LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 15, | సంచిక 03, | పేజీలు -12 | సోమవారం - 03 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన



- గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించిన మైక్రోసాఫ్ట్
- మళ్లీ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న సంస్థ
- ఈసారి పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే ఫోకస్
- తమ ఉద్యోగుల సంఖ్య

## ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!



- శ్రీహరికోట నుంచి నేడు ఇస్రో కీలక ప్రయోగం
- భారత గడ్డపై నుంచి అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగమిది
- 'బాహుబలి' ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా ప్రయోగం
- సాయంత్రం 5.26 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనున్న రాకెట్

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి



- మృతుల్లో 8 మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు.. మరో 12 మందికి తీవ్ర గాయాలు
- హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్లో ఘోరం



## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

### పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదన్న కేటీఆర్

### పెద్దలకో న్యాయం పేదోళ్లకో న్యాయమని ఆరోపణ

### పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పని చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ ఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో మిగతా..2లో

# ప్రతిష్ఠాత్మక పోరు

## : జూబ్లీహిల్స్‌లో విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి యుద్ధ వ్యూహం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతను పెంచుతోంది.
- గెలుపు కోసం మూడు పార్టీలు పోటీ పడుతున్న నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఇన్‌చార్జిలతో లంచ్ మీట్ అనంతరం సమీక్ష నిర్వహించారు.
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని గెలిచి తీరాల్సిందేనని నేతలకు స్పష్టం చేశారు.



ప్రస్తుత తెలంగాణ రాజకీయాల్లో అత్యంత వేడిగా మారిన అంశం ఏదైనా ఉందంటే అది నిస్సందేహంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. ఈ స్థానం రాష్ట్రంలో అధికార పార్టీకి, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మక పరీక్షగా మారింది. ముఖ్యంగా, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఈ పోరులో తమ అధికార బలాన్ని, ప్రజాదరణను నిరూపించుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. మిగతా..2లో

## మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందే



- బీసీ జేఏసీ నాయకత్వంపై ఎంపీ ఈటల సంచలన వ్యాఖ్యలు
- డబ్బులతో సీట్లు కొనుక్కున్న వారి వల్ల నాణ్యత కోల్పోతున్నాం తప్ప రిజర్వేషన్ల వల్ల కాదని ఈటల
- 30 ఏళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమం అణిచి వేసే అధికారం ఎవరికీ లేదు
- రిజర్వేషన్ల సాధనతో పాటు బీసీ జేఏసీ మరో పని చేయాలని ఈటల

: బీసీ జేఏసీ పొలిటికల్ లీడర్ నాయకత్వంలో ఉండకూడదని, నిక్కచ్చిగా నడిపేవారు నాయకత్వం వహించాలని మల్కాజిగిరి ఎంపీ మిగతా..2లో

# ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

## జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది'

- అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌నూ కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

తేజస్వి యాదవ్‌ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు

వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది

దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది

పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం



: ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ రెండూ ఇప్పటిదాకా కోలుకోలేక పోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్‌లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్‌లో కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు. మిగతా..2లో



## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- తమిళనాడులో తీవ్రమవుతున్న రాజకీయ వివాదం
- కరూర్ తొక్కిసలాట ఘటనపై నటుడు విజయ్‌పై ఉదయనిధి ఫైర్
- 41 మంది మృతికి విజయే ప్రధాన బాధ్యుడంటూ పరోక్ష ఆరోపణలు
- ఈ ఘటనపై ఇప్పటికే కొనసాగుతున్న సీబీఐ విచారణ
- విజయ్‌ను నియంత్రించేందుకే బీజేపీ కుట్ర అని డీఎంకే విమర్శ
- డీఎంకే, టీవీకే మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు

### : జోగి రమేశ్ అరెస్టుపై జగన్ స్పందన



- నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్
- చంద్రబాబుపై ధ్వజమెత్తిన జగన్
- ప్రజల దృష్టి మళ్లించేందుకే కుట్రలకు పాల్పడుతున్నారంటూ విమర్శలు
- సిట్ విచారణ ఒక బూటకం అని ఆరోపణ



## భారత్ 'త్రిశూల్' విన్యాసాలకు పోటీగా పాక్ ఫైరింగ్ డ్రిల్!

భారత సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత్ త్రివిధ దళాలతో కలిసి నిర్వహిస్తున్న 'త్రిశూల్' సైనిక విన్యాసాలకు పోటీగా పాకిస్థాన్ కూడా అదే ప్రాంతంలో ఫైరింగ్ ఎక్సర్‌సైజ్ కోసం నావికాదళ హెచ్చరిక జారీ చేసింది. సర్ క్రీక్ సమీపంలో భారత్ ఎంచుకున్న సముద్ర ప్రాంతంలోనే పాక్ ఈ హెచ్చరికలు మిగతా..2లో

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు



### వ్యక్తిగత పర్యటన కోసం లండన్ వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు

లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం

### నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

సామాజిక సేవకుగాను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు

హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం

### ఎల్లుండి ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరు కున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు మిగతా..2లో

# వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు

- విశాఖలో వెలుగు చూసిన ఎల్ఎస్‌డీ డ్రగ్స్ రాకెట్
- దురంతో ఎక్స్‌ప్రెస్‌లో 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్‌తో పట్టుబడ్డ యువకుడు
- వైసీపీ విద్యార్థి విభాగం నేత కొండారెడ్డి కోసం డ్రగ్స్ సరఫరా
- కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్న ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్నారంటూ వైసీపీపై మంత్రి అచ్చెన్న ఫైర్
- వైసీపీ సమాజానికి ప్రమాదకరమన్న మంత్రి అచ్చెన్నాయుడు

బెంగళూరు నుంచి విశాఖపట్నానికి అక్రమంగా తరలిస్తున్న ఎల్ఎస్‌డీ (లైసెర్జిక్ యాసిడ్ డైఇథైలమైడ్) డ్రగ్స్‌ను ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ డ్రగ్స్ దొంగలు మరోసారి దొరికారంటూ ధ్వజమెత్తారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం క్యాంపెయిన్ ఉద్యమంలా చేపట్టి యువతని రక్షిస్తుంటే, వైసీపీ పార్టీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చటానికి, అన్ని ప్రయత్నాలు చేస్తోంది.. కానీ ఈగల్ టీం వాళ్ళకు చెక్ పెడుతోంది. బెంగళూరు నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి పట్టుకున్నాయి. అతని వద్ద నుంచి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, ఈ స్ట్రిప్స్‌ను వైసీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకు వస్తున్నట్టు వెల్లడైంది. అనంతరం కొండారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతని డ్రగ్స్ బానిసలుగా మార్చటానికి, వైసీపీ విద్యార్థి విభాగం నేతలే రంగంలోకి దిగటంతో, ఆ పార్టీ సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది" అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు.






## పన్నులు తగ్గినా పెరిగిన ఏపీ జీఎస్టీ ఆదాయం.. అక్టోబర్‌లో 8.77శాతం వృద్ధి

- నికరంగా రూ.3,021 కోట్లకు చేరిన ఆదాయం
- డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సుతో పన్ను ఎగవేతలకు చెక్
- అన్ని విభాగాల్లో కలిపి ప్రభుత్వానికి రూ.4,458 కోట్ల రాబడి
- ప్రభుత్వ సమర్థ పాలనే కారణమన్న పన్నుల శాఖ కమిషనర్ బాబు ఏ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 అక్టోబర్ నెలకు గాను నికర జీఎస్టీ వసూళ్లలో 8.77 శాతం పెరుగుదల కనిపించింది. వినియోగ వస్తువుల మిగతా..2లో

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
సోమవారం - 03 - నవంబర్ - 2025

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన

గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్టనర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్డ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఏఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, 'టార్గెటెడ్ స్కేలింగ్' దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఏఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఏఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక 'అన్‌లెర్నింగ్, లెర్నింగ్' ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఏఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9,000 మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

## ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో చారిత్రక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నేటి సాయంత్రం అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03ను ప్రయోగించనుంది. భారత గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న ఉపగ్రహాల్లో ఇదే అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. మొత్తం 4,410 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని 'బాహుబలి' అనే పేరున్న ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా భూస్థిర బదిలీ కక్ష్య లోకి ప్రవేశపెట్టనున్నారు. నేటి సాయంత్రం సరిగ్గా 5.26 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను జీఎస్ఎల్వీ మార్క్-3గా కూడా పిలుస్తారు. సీఎమ్ఎస్-03 ఒక మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది భారత భూభాగంతో పాటు విస్తారమైన సముద్ర ప్రాంతాలకు కమ్యూనికేషన్ సేవలను అందిస్తుంది. అయితే, దీనిని సైనిక నిఘా అవసరాల కోసం కూడా ఉపయోగించవచ్చనే అంచనాలున్నప్పటికీ, ఇస్రో ఈ విషయంపై అధికారికంగా స్పందించలేదు. ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహం 5,854 కిలోల జీశాట్-11. అయితే, దానిని 2018లో ఫ్రెంచ్ గయానా నుంచి విదేశీ రాకెట్ ద్వారా ప్రయోగించారు. కానీ, పూర్తిగా స్వదేశీ గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న వాటిలో మాత్రం సీఎమ్ఎస్-03నే అత్యంత బరువైనది. 4,000 కిలోల బరువైన ఉపగ్రహాలను సైతం మోసుకెళ్లే సామర్థ్యమున్న ఎల్వీఎమ్3 రాకెట్‌తో ఇస్రో పూర్తి స్వయంసమృద్ధి సాధించింది. గతేడాది చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా నింగిలోకి మోసుకెళ్లింది కూడా ఇదే ఎల్వీఎమ్3 రాకెట్. ఈ రాకెట్ ద్వారా చేపడుతున్న ఐదో ఆపరేషనల్ ఫ్లైట్ ఇది. ప్రస్తుతం రాకెట్‌ను ప్రయోగ వేదికపైకి చేర్చి, అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి.

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

మెక్సికోలోని హెర్మోసిల్లో సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సూపర్ మార్కెట్లో శనివారం బాంబు పేలింది. దీంతో సూపర్ మార్కెట్ భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు సహా పలువురు వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పన్నెండు మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. సూపర్ మార్కెట్లో ఎగిసిపడ్డ మంటలు విస్తరించడంతో బిల్డింగ్ ముందున్న పార్కింగ్ ప్లేస్ లోని ఓ కారు దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై సోనోరా రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో స్పందించారు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## పన్నులు తగ్గినా పెరిగిన ఏపీ జీఎస్టీ ఆదాయం.. అక్టోబర్‌లో 8.77శాతం వృద్ధి

మొదటి పేజి తరువాయి

ఔషధాలు, సిమెంట్ వంటి పలు కీలక వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ ఈ స్థాయిలో వృద్ధి సాధించడం గమనార్హం.రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు ఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అక్టోబర్ నెలలో నికర జీఎస్టీ వసూళ్లు రూ.3,021 కోట్లుగా నమోదయ్యాయి. ఇది అక్టోబర్ నెల వసూళ్లలో ఇప్పటివరకు రెండో అత్యధికం. ఇక స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,490 కోట్లకు చేరాయి. రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్జీఎస్టీ) రూపంలో రూ.1,247 కోట్లు (6.2 శాతం వృద్ధి), ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రూ.1,773 కోట్లు (10.65 శాతం వృద్ధి) సమకూరాయి. వీటితో పాటు పెట్రోలియం వ్యాట్ ద్వారా రూ.1,282 కోట్లు, వృత్తిపన్ను ద్వారా 18.26 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలు, పటిష్టమైన పన్నుల అమలు విధానాల వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని అధికారులు విశ్లేషిస్తున్నారు. పన్ను ఎగవేతలను గుర్తించేందుకు డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్‌లను అరికట్టడం, బకాయిదారులపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, వారి ఆస్తులు, బ్యాంకు ఖాతాల నుంచి పన్నులు వసూలు చేయడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. ఈ క్రమంలోనే రూ.279 కోట్ల తప్పుడు ఐజీఎస్టీ క్రెడిట్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. అక్టోబర్ నెలలో అన్ని పన్నుల రూపంలో ప్రభుత్వానికి మొత్తం రూ.4,458 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.4,126 కోట్లతో పోలిస్తే ఇది 8.03 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ప్రతినెలా వసూళ్లు గతేడాది కంటే మెరుగ్గా ఉన్నాయని కమిషనర్ తెలిపారు. సమర్థవంతమైన పన్నుల పరిపాలన, డేటా ఆధారిత పర్యవేక్షణ, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్లే ఈ సానుకూల ఫలితాలు వస్తున్నాయని ఆయన వివరించారు.

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలను అందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.

## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

పేదల పైనే హైడ్రా ప్రతాపం..

ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని ఎందుకు కూల్చలేదని కేటీఆర్ హైడ్రా చీఫ్ ను నిలదీశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన మంత్రి వివేక్ ఇల్లు కూల్చే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చకుండా, ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే సమయం ఇచ్చిందని విమర్శించారు. గాజులరామారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థలం జోలికి వెళ్లలేదు కానీ అదే గాజులరామారంలో పేదల ఇళ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రతిష్ఠాత్మక పోరు: జూబ్లీహిల్స్‌లో విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి యుద్ధ వ్యూహం

మొదటి పేజి తరువాయి



నువ్వా-నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పొలిటికల్ వార్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, ఈ సెగ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ఎన్నిక ప్రాధాన్యతను మరింత పెంచింది. జూబ్లీహిల్స్ విజయం తన ప్రభుత్వానికి, పార్టీకి కీలకమైన మైలురాయిగా భావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ రోజు ఒక ముఖ్యమైన వ్యూహాత్మక సమీక్షను నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయం ఈ కీలక మంతనానికి వేదికైంది. ఈ సమావేశానికి మంత్రులు సహా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలు చూస్తున్న ముఖ్య ఇన్‌చార్జిలందరూ హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ముందు నాయకులకు ఆతిథ్యమిస్తూ ఒక లంచ్ మీట్ను ఏర్పాటు చేశారు. తద్వారా, అనధికారిక వాతావరణంలో, పూర్తి స్వేచ్ఛాయుతమైన చర్చల ద్వారా లోతైన రాజకీయ అంశాలను చర్చించడానికి మార్గం సుగమమైంది. భోజనం అనంతరం ప్రారంభమైన సమీక్ష సుదీర్ఘంగా కొనసాగింది. ఈ చర్చలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను ఇన్‌చార్జిలు సీఎంకు అందించారు.

ఏయే ప్రాంతాల్లో పార్టీ బలంగా ఉంది, ఎక్కడ బలహీనతలను అధిగమించాలి, ఓటర్లను ఎలా కలుసుకోవాలి, ప్రధానంగా ఏయే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి వంటి విషయాలపై విస్తృతమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ముఖ్యంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హామీలు మరియు నియోజకవర్గానికి చేయబోయే అభివృద్ధి పనులు గురించి ప్రజలకు స్పష్టంగా వివరించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేశారు. ?సమావేశం చివర్లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అంతిమ సందేశాన్ని స్పష్టం చేశారు. ఈ ఎన్నికను పార్టీకి జీవన్మరణ సమస్యగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని గెలిచి తీరాల్సిందేనని ఆయన నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నాయకులు అందరూ తమ వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి, సమన్వయంతో, అంకితభావంతో పని చేయాలని, ప్రతి ఒక్కరూ ఈ విజయ లక్ష్యం కోసం తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ ప్రేరణాత్మక సందేశం, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపి, రాబోయే ఉప ఎన్నిక ప్రచారానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడానికి సంకేతంగా నిలిచింది.

## ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

మొదటి పేజి తరువాయి



పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించామని ప్రధాని తెలిపారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని చెప్పారు. జమ్మూకశ్మీరుకు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసే ధైర్యాన్ని గత ప్రభుత్వాలు చేయలేకపోయాయని, తాను ఇచ్చిన మాట ప్రకారం అది చేసి చూపించానని మోదీ తెలిపారు. ఆదివారం బిహార్‌లోని అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకుల కంటే ఎక్కువ జనాదరణ పొందుతున్నారనే అక్కసుతో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌నూ కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

ఆర్‌జేడీ- జంగిల్ రాజ్, కాంగ్రెస్ - సిక్కుల ఊచకోత

'జంగిల్ రాజ్ అనగానే బిహార్‌లో సాగిన ఆర్‌జేడీ పాలన గుర్తుకొస్తుంది. అప్పట్లో 37వేల మంది కిడ్నాప్‌కు గురయ్యారు. ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు కూడా ఆనాడు బిక్కుబిక్కుమంటూ బతకాల్సి వచ్చింది. బుజ్జగింపు రాజకీయాలకు ఆర్‌జేడీ పెద్దపీట వేసింది. సిక్కుల నరమేధం అనగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకొస్తుంది. 1984 సంవత్సరంలో నవంబరు 1, 2 తేదీల్లోనే ఆ నరమేధం జరిగింది. ఈరోజు నవంబరు 2వ తేదీనే. కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలే దిల్లీ సహా పలు ప్రాంతాల్లో 1984లో సిక్కుల ఊచకోతకు పాల్పడ్డారు. ఆ నరమేధంలో భాగమైన వాళ్లకు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కొత్తకొత్త పదవులు ఇస్తోంది, పూర్తిస్థాయిలో గౌరవిస్తోంది. అలాంటి వాళ్లను ప్రోత్సహిస్తోంది. ఈ పాపాలకు పాల్పడినందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీలకు అస్సలు పశ్చాత్తాపం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

'తుపాకీని గురిపెట్టి సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జేడీ పొందింది'

'ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు. చివరకు కాంగ్రెస్ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరీ బిహార్ సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జేడీ దక్కించుకుంది. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీలు పరస్పరం తలలను పగలగొట్టుకుంటాయి. ఇలాంటి పార్టీలు బిహార్‌కు మేలును చేయలేవు. ఎన్‌డీఏ కూటమి రికార్డు స్థాయి విజయాన్ని అందుకోబోతోంది. వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై దిల్లీలో ఉన్న రాజకీయ విశ్లేషకులు ఎంతో మేధోమథనం చేస్తున్నారు. వారంతా బిహార్‌కు వస్తే నిజం తెలుస్తుంది. ఇక్కడ గాలి ఎటువైపు వీస్తోందో అర్థమవుతుంది. జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది' అని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే

'బిహార్‌లోని భోజ్‌పూర్, దాని పరిసర జిల్లాల నుంచి భారీసంఖ్యలో యువత భారత సైన్యంలో చేరుతుంటారు. దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' స్కీం ద్వారా ఇప్పటిదాకా రూ.1 లక్ష కోట్లను మాజీ సైనికుల కుటుంబాలకు పంపిణీ చేశాం. బిహార్‌లో దాక్కున్న చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ రాష్ట్రంలో యాత్రను నిర్వహించారు. చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే. లేదంటే బిహారీల వనరులను వాళ్లు కబళిస్తారు. బిహార్‌లోని వీర్ కున్వర్ సింగ్ జన్మస్థలం జగదీశ్‌పూర్‌ను డెవలప్ చేయాలని మా కూటమి భావిస్తోంది. 1857 సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న భారత విప్లవ యోధుల్లో వీర్ కున్వర్ సింగ్ ముఖ్యులు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని నిలపాలనే ధ్యాస కానీ, ఆసక్తి కానీ ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు ఉండదు. మేం ప్రయాగ్ రాజ్‌లో అట్టహాసంగా మహాకుంభ మేళా నిర్వహించాం. ఇటీవలే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఛట్ పూజను అపహాస్యం చేసేలా తప్పుడు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాళ్లకు బిహార్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఛట్ పూజ కోసం బిహార్‌కు వచ్చిన వాళ్లంతా ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే దాకా రాష్ట్రంలోనే ఉండండి" అని ప్రధాని మోదీ తెలిపారు.

## భారత్ 'త్రిశూల్' విన్యాసాలకు పోటీగా పాక్ ఫైరింగ్ డ్రిల్!

మొదటి పేజి తరువాయి

జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలను ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ విశ్లేషకుడు డామియన్ సైమన్ మొదట వెలుగులోకి తెచ్చారు.భారత్ అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని సర్ క్రీక్ ప్రాంతంలో 'త్రిశూల్' పేరుతో భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద సైనిక ఆపరేషన్లలో ఇది ఒకటని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. త్రివిధ దళాల సమష్టి సామర్థ్యాలు, ఆత్మనిర్భరత, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడమే ఈ విన్యాసాల లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం 28,000 అడుగుల ఎత్తు వరకు గగనతలాన్ని రిజర్వ్ చేసినట్లు ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయి. సౌరాష్ట్ర తీరంలో ఉభయచర ఆపరేషన్లు, క్రీక్, ఎడారి ప్రాంతాల్లో సైనిక విన్యాసాలు దీనిలో భాగంగా ఉన్నాయి. దీనికి కౌంటర్‌గా పాకిస్థాన్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. అక్టోబర్ 28-29 తేదీల్లో తన గగనతలంలో కొన్ని మార్గాలను మూసివేస్తూ పాకిస్థాన్ 'నోటీస్ టు ఎయిర్‌మెన్' (నోటమ్) జారీ చేసింది. తాజాగా భారత విన్యాసాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఫైరింగ్ కోసం నావికాదళ హెచ్చరికలు జారీ చేసింది. భారత్ సరిహద్దు విన్యాసాలను తాము నిశితంగా గమనిస్తున్నామనే సంకేతాలను పాక్ పంపుతున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఇలాంటి పోటీ విన్యాసాలు, హెచ్చరికలు సాధారణమైపోయాయి. ఇవి ప్రత్యక్ష ఘర్షణకు దారితీయకపోయినా, పరస్పరం తమ సన్నద్ధతను ప్రదర్శించుకునే వ్యూహాత్మక సంకేతాలని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ఒకే ప్రాంతంలో ఇరు దేశాల సైనిక కార్యకలాపాలు జరగడం వల్ల అపార్థాలకు, ప్రమాదాలకు ఆస్కారం పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. కరూర్‌లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలతో అధికార డీఎంకే, కొత్తగా ఏర్పాటైన టీవీకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఆరోపణలు తమిళనాడు రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు: జోగి రమేశ్ అరెస్టుపై జగన్ స్పందన

నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ను అరెస్టు చేయడంపై ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ అక్రమ అరెస్టు అని పేర్కొంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నకిలీ మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి, దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే నిస్సిగ్గుగా ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "చంద్రబాబు గారూ... మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేశ్ ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగి రమేశ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది, పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగినవారే ఉన్నారు. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేశ్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారూ.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు గారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెబితే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం?" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందే

మొదటి పేజి తరువాయి

ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో రాజకీయ పార్టీలు ఇన్వాల్వ్ కాకపోతే ఉద్యమం సక్సెస్ కాదనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. అందుకే అన్ని పార్టీలను భాగస్వాములను చేసి జేఏసీ అందరిదిగా ఉండాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక కోసం ఇవాళ బంజారాహిల్స్ లోని కళింగ భవన్?లో జరిగిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీలకు కేవలం స్థానిక సంస్థల్లో మాత్రమే కాదు చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలన్నారు. మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందేనన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ జేఏసీ కూడా వందల సార్లు ఇచ్చుక పోయేదని కానీ ఓపిక పట్టి కలిపి ఉంచామని ఈటల చెప్పారు. బీసీ జేఏసీ వేదిక ఎవరికి వారు పార్టీ ఉపన్యాసాలు ఇచ్చుకునేందుకు, ఎవరి సిద్ధాంతం వారు చెప్పడానికి కాదన్నారు. మనదంతా రాజ్యాధికారం అనే ఒకటే సిద్ధాంతం ఉండాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు అయినా తెలంగాణలో బీసీ సీఎం ఎందుకు కాలేదని ప్రశ్నించారు. బీసీ జనాభా ఎక్కువ ఉన్నా బీసీ సీఎం ఎందుకు కాలేదో మనల్ని మనం ప్రశ్నించుకోవాలి తప్ప వేరే వారిని దూషణలు అవసరం లేదన్నారు. రిజర్వేషన్ల సాధనతో పాటు బీసీ జేఏసీ మరో పని చేయాలని ఈటల సూచించారు. డబ్బులతో ఓట్లు కొనుక్కొనే వ్యవస్థను ధ్వంసం చేయాలని పెట్టుబడి దారులు, డబ్బులు ఎరవేసి వారు ఉన్నంత కాలం మనం గెలవలేమన్నారు. ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఉద్యమాలకు పుట్టినిల్లు తెలంగాణ అని మన సమాజం ఎప్పుడు యాక్టివ్ గా ఉంటుందన్నారు. చైతన్యం మన లక్షణం. తెలంగాణ మట్టి ప్రజలు అన్యాయంను సహించరని చెప్పారు. మనది గొంతెమ్మ కోరిక కాదని న్యాయమైన కోరిక అన్నారు.ఈ దేశంలో బ్రాహ్మణ, వైశ్యులతో సహా అన్ని కులాలకు రిజర్వేషన్లు అందుతున్నాయని మనం న్యూనత భావనతో ఉండాల్సిన అవసరం లేదన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తు పొందారని కులం మతం పేదరికం విజ్ఞానికి అడ్డం కాదని గుర్తు చేశారు. డబ్బులతో సీట్లు కొనుక్కున్న వారి వల్ల నాణ్యత కోల్పోతున్నాం తప్ప రిజర్వేషన్ల వల్ల కాదని ఈటల అన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ రాదు అనే ఆలోచన తెలంగాణ సమాజం, బీసీ జాతుల్లో వచ్చింది. తొందర పడకండి ఈ రిజర్వేషన్లు ఎక్కడికి పోవని అందుకే మొన్న బంద్ విజయవంతం అయ్యిందని చెప్పారు. మీలాంటి సంఘాల పుణ్యమే బీసీ లీడర్ల గెలుపు అన్నారు. జేఏసీ అంటేనే ఒక్కటే జెండా ఒక్కటే ఎజెండా అని చ్నెప్పారు. రిజర్వేషన్ల అంశం కోట్ల మంది భవిష్యత్తుకు సంబంధించినదని మనం ఇక్కడ పిడికెడు మందిమే ఉన్నాము. ప్రజల ఆశయాలకి అనుగుణంగా మనం పని చెయ్యాలన్నారు. మంద కృష్ణ ఉద్యమం చూసి మోడీ ఒక మాట అన్నారు. 30 ఏళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమం అణిచి వేసే అధికారం ఎవరికీ లేదు అని చెప్పారని గుర్తు చేశారు. మనకు అసాధ్యమైంది ఏమీ లేదాని కావాల్సింది కమిట్మెంట్ మాత్రమేనన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఆగవద్దని చెప్పారు.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి... సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిం చడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



లక్షెట్టిపేట :లోకల్ గైడ్ : ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ గోపతి సురేష్ గారు మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వాహన పత్రాలు ఆర్ సి తో పాటు ఇన్సూరెన్స్ పొల్యూషన్ లైసెన్స్ తప్పకుండా వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు. వాహనాలను వేగంగా నడపకూడదని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి వాహనాల్లో ప్యాసింజర్లను ఎక్కించుకోకూడదని ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 రామయ్య తో పాటు పోలీస్ సిబ్బంది పాలల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసవే ఉచిత చేప పిల్లల పంపిణీ .

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ).మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసున్నాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, ఆదివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం పెద్ద చెరువు నందు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఉచిత చేప పిల్లల ను చెరువు లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియెజకవర్గంలో 223 చెరువుల్లో 1 కోటి 05 లక్షలు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసున్నాం అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమాన్ని మత్సశాఖ సోసైటి సభ్యులు వినియోగించుకోవాలి అని కోరారు . మత్స్యకారులకు వలలు, ఇతర పరికరాలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి ,స్థానిక మున్సిపల్ చైర్మన్ చెవు గోనిరజిత శ్రీనివాస్ పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు. మత్స్యశాఖ ఏ.డి.ఎం .రాజారామ్, సూపర్డెంట్ శ్రీనివాస్ , జూనియర్ అసిస్టెంట్ రవి నాయక్, సిబ్బంది , మధు , అలీ ,ప్రియాంక ,రేణుక, రఘురాం, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.

అవార్డు గ్రహీత గాందేయవాద సంస్థల ప్రతినిధి యానాల ప్రభాకర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)లీడ్ ఇండియా , ట్రస్మ సంఘాల పక్షాన తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు ,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా హైదరాబాద్, రవీంద్ర భారతి నందు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుని గాందేయవాద సంస్థల ప్రతినిధి యానాల ప్రభాకర్ రెడ్డి స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ సామాజిక సేవలు ,గాంధేయ నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించి నేటి ప్రజలకు, రానున్న తరానికి జాతీయ నాయకుల చరిత్ర వారి ప్రాముఖ్యత అందించడానికి నిర్విరామ కృషి చేస్తున్న సందర్భంలో ఈ అవార్డును యానాల ప్రభాకర్ రెడ్డి అందుకున్నారు . ఈ సందర్భంగా యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా విధానంలో నైతిక విలువలు మరియు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించడానికి మన జాతీయ నాయకుల చరిత్ర త్యాగాలను నేటి విద్యార్థులకు అందించే విధంగా అహర్నిశలు రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేయడానికి ఈ అవార్డు నాకెంతో బాధ్యతను పెంచిందని దీనికి ప్రజలు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు అందరూ తోడ్పడాలని కోరారు ఈ అవార్డును అందించిన లీడ్ ఇండియా మరియు ట్రస్మా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు

## మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి

ఖండించిన బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు పార్టీ కార్యాలయంపై దాడి చేశారని. ప్రశాంతంగా ఉన్న జిల్లాను భ్రష్టు పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని, రాష్ట్రంలో అరాచక పరిపాలన నడుస్తుందని, గత 10 సంవత్సరాల్లో ఎప్పుడు ఇలాంటి నీచ పరిస్థితులు చూడలేదని, కానీ కాంగ్రెస్ గద్దెనెక్కిన 2వ సంవత్సరంలోనే రాష్ట్రం మొత్తం రౌడీ రాజ్యం నడుపుతుందన్నారు. సామాన్య ప్రజలు సైతం భయపడే పరిస్థితి నెలకొందని, దాడి జరిగే సమయంలో బీఆర్ఎస్ నాయకుల పై దౌర్జన్యం చేసారని, ఈ విధంగా కార్యకర్తలను రెచ్చగొట్టే ఎమ్మెల్యేలు వచ్చే ఎన్నికల్లో కంటికి కూడా కనపడరని, ఈ దాడికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరరావు, అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కోరం కన్నారావు, ఎడ్ల రాందాస్, కట్టం కన్నారావు, తుర్రం రా,జు కొంగూరి సోమరాజు, మునిగల సాంబ, గాదం శెట్టి కిషోర్, కుక్కడపు సాయి, సృజన తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసిన చర్ల పోలీసు




భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గుండాలు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు పై దాడి చేసి ఫర్నిచర్ కంప్యూటర్ లకు నిప్పుపెట్టడం, కార్యకర్తల పై భౌతిక దాడి చేయడం, మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. అదే సమయంలో మండల నాయకులు మణుగూరు వెళ్తున్నారనే సమాచారంతో ఎటువంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, పంజా రాజు, యూత్ మండల అధ్యక్షుడు అంబోజి సతీష్, ఎడ్ల రామదాసు లను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఇట్టి అరెస్టు ను మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా ఖండించారు.

## పార్టీ కార్యాలయాలను కాల్చడం హేయమైన చర్య

### దోషులపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :అధికారాన్ని అడ్డం పెట్టుకొని భౌతిక దాడులకు పాల్పడుతూ, ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కార కేంద్రాలుగా ఉన్న మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గూండాలు దాడి చేసి, నిప్పంటించి కార్యకర్తలపై దాడి చేయటం హేయమైన చర్య అని, ఈ దాడులకు ప్రోత్సహిస్తున్న వారిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎండీ జానీ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాడిచేసి ధ్వంసం చేసి తగలబెట్టిన దుందుడుకు చర్యని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లక్ష్మీ నగరం ప్రధాన రహదారి పై ధర్నా చేశారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త మల్లేశ్వరరావు, నాయకులు నూపా సీతయ్య, సరియం సీతారాం, పొదుతూరి నాగరాజు, జంగిటి రాము, జిలకర గంగరాజు, పాండ్రా రాంబాబు, మడకం కొండబాబు, మడివి వెంకటేశ్వర్లు, మడకం లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కూనంనేని




కొత్తగూడెం : లోకల్ గైడ్ :సింగరేణి సహకారంతో కొత్తగూడెం క్లబ్ లో నవంబర్ 11న నిర్వహించే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుతో కలిసి దీనికి సంబందించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరు కావొచ్చన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని సూచించారు.

## వీరశైవ లింగాయత్ సమాజం కార్తీక మాసం వనభోజనాలలో

-పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్ట పైన వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సమాజ సేవలో కుల సంఘాల పాత్ర మరింత బలపడాలని కోరారు. నియోజకవర్గంలో వీరశైవుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. 30 లక్షల రూపాయల సొంత నిధులతో బీరంగూడ కమాన్ వద్ద మహాత్మ బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో మంచినీటి బోర్ శంకుస్థాపన

-కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ సిద్ధిక్ నగర్ బస్తీలోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో మంచినీటి బోర్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ..త్వరలోనే ప్రజలందరికీ ఉపయోగ పడేలా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ భవనం నిర్మాణం చేపడతాం. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారం అందుతుంది అని తెలిపారు. సిద్ధిక్ నగర్ బస్తీలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు బుడుగు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు కాలే బసవరాజ్, నందు, గణపతి, సాగర్ చౌదరి, వినోద్ యాదవ్, చారి, యాదయ్య గౌడ్, ఆనంద్ చౌదరి, దిలీప్, చందు, రవీందర్ రెడ్డి స్వామి, సదర్ రాము, ఇతర నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 466 మంది

-సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): వీకెండ్ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మద్యం తనిఖీలు నిర్వహించి 466మంది నిందితులను పట్టుకున్నారు. వాహనాల వారీగా కేసులు,రెండు చక్రాల వాహనాలు 344, మూడు చక్రాల వాహనాలు 15, నాలుగు చక్రాల వాహనాలు 104, భారీ వాహనాలు 3, 415 మంది తక్కువ స్థాయి (35-200 ఎంజీ,100 ఎంఎల్), 31 మంది మధ్యస్థ (201%-%300 ఎంజీ,100 ఎంఎల్), 20 మంది అధిక స్థాయి (301-550 ఎంజీ100 ఎంఎల్) మద్యం స్థాయితో గుర్తించారు. నిందితులను కోర్టు ముందు హాజరుపరచనున్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని, ప్రాణనష్టం జరిగితే బిఎన్ ఎస్ సెక్షన్ 105 కింద పది సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని పోలీసులు హెచ్చరించారు. గత వారం 336 కేసులు విచారించగా, 317 మందికి జరిమానా, 19 మందికి జైలు శిక్ష, 32 మందికి సామాజిక సేవ విధించబడింది.

## నవంబర్ 15,16న జరిగే సిఐటీయు 3వ జిల్లా మహాసభలు జయప్రదం

దుంపల రంజిత్ కుమార్ జిల్లా కార్యదర్శి



లక్షెట్టిపేట :లోకల్ గైడ్:సీఐటీయూ మండలం కన్వినింగ్ కమిటీ సమావేశం లక్షెట్టిపేట్ మండలం కేంద్రంలోని ఐబీ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ %జ×ఖ% జిల్లా కార్యదర్శి.. మాట్లాడుతూ.. రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు వేతనాలు పెంచుతామాని, ప్రతి నెల వేతనాలు చెల్లిస్తామని, పెన్షన్ సౌకర్యలు కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చింది.నేటికీ ఒక సం,,గడిచిన రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు మాత్రం అమలు చేయలేదు.నెలలు గడిచిన కార్మికులకు వేతనాలు రాకపోవడంతో కార్మికులు పస్తుల నుండి పనులు చేస్తున్నారు. అయినా కూడా అధికారుల సైతం బెదిరింపులకు పాల్పడుతూ తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ఇది సరైనది కాదు. కార్మికులు ఆరోగ్యం బాగాలేక ఉంటే కూడా వేతనాలు కటింగ్ చేస్తూ కార్మికులను ఆర్దికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కార్మికుల పట్ల అధికారుల వైఖరి సరైంది కాదన్నారు.ఈ నెల నవంబర్ 15,16న జరిగే సీఐటీయు 3వ జిల్లా మహాసభలు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లచ్చవ్వ, శంకరవ్వ, సునీత సాగర్, రాజలింగు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్లో అభివృద్ధి పనులు



హైదరాబాద్ నవంబర్ 2 :(లోకల్ గైడ్ ప్రతినిధి) ఎర్రగడ్డ డివిజన్‌లో అభివృద్ధి పనుల నిమిత్తం జనప్రియ మెట్రోపొలిస్ , ఎర్రగడ్డ జేఏసీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ.జనప్రియ కాలనీల్లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం నా ప్రాధాన్యత. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఈ వినతిపత్రంలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని చిత్తశుద్ధితో పరిష్కరిస్తాను. ప్రజల అవసరాలే నా ప్రాధాన్యత, అభివృద్ధే నా లక్ష్యం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి , జనప్రియ జేఏసీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..



## వెంగళరావు నగర్ లో ఇంటింటా ప్రచారం

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డోర్ టూ డోర్ క్యాంపెయిన్



హైదరాబాద్ నవంబర్ 2 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ తరఫున తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రచారంలో జోరు పెంచారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి యాదగిరి నగర్ లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు.

## లింగంపల్లి ఫ్లైఓవర్ కింద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలో చందానగర్ లో లింగంపల్లి కొత్త ఫ్లైఓవర్ కింద ఒక గుర్తు తెలియని వ్యక్తి (వయసు సుమారు 45 సంవత్సరాలు) మృతదేహం లభించింది. ఆయన భిక్షాటన చేస్తూ గత నాలుగు నెలలుగా అదే ప్రాంతంలో నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఆకలి లేదా అనారోగ్య కారణాలతో మరణించి ఉండవచ్చని అనుమానం. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే, దయచేసి వెంటనే చందానగర్ పోలీస్ స్టేషన్ లేదా ఎస్‌హెచ్‌ఓ చందానగర్ ఫోన్ నెంబర్ 9490617118, 8712663184) ను సంప్రదించగలరు విజ్ఞప్తి.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
www.localguidenews.com
సోమవారం -03-నవంబర్,- 2025

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో -పాల్గొన్న..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని రామచంద్రపురం డివిజన్‌లోని కాకతీయ నగర్ కాలనీలో రాజు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఇతర నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు

డాక్టర్ ఏ అప్పయ్య , డాక్టర్ బి సాంబశివరావు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ లోని వైద్యాధికారులు సిబ్బంది వచ్చే వారం రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ డి .రవీంద్ర నాయక్ ఆదేశించారు.ఆదివారం రోజు ఆయన హనుమకొండ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఏ అప్పయ్య డాక్టర్ బి సాంబశివరావు లతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అక్కడ తీసుకుంటున్న చర్యలు, నిర్వహిస్తున్న వైద్య శిబిరములను పరిశీలించారు. అమరావతి నగర్ ప్రగతి నగర్ లను సందర్శించి అమరావతి నగర్ లో నిర్వహిస్తున్న వైద్య శిబిరమును సందర్శించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలికను గత మూడు రోజులుగా వారి పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివరాలు , నిర్వహిస్తున్న వైద్య శిబిరములు , క్యాంపులకు చికిత్స నిమిత్తం ఎలాంటి సమస్యలతో వస్తున్నారు. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీరు నిలువ ఉండడం , నీరు,ఆహార పదార్థాలు కలుషితం కావడంకావడం , పరిశుభ్రతకు సంబంధించిన సమస్యల వల్లఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది, కాబట్టి వారం రోజులపాటు అప్రమత్తంగా ఉంటూ ఇంటింటి సర్వే నిర్వహిస్తూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు చికిత్స అందిస్తూ అవసరమైన వారిని పిహెచ్సికి రిఫర్ చేయాలని అలాగే కలుషిత నీరు ఆహార పదార్థాల ద్వారా డయేరియా ,డీసెంట్రీ వంటి వ్యాధులు రాకుండా వారికి త్రాగునీరు అలాగే తినే ఆహార పదార్థాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు.



మున్సిపల్ ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి తీసుకుంటున్న చర్యలను వివరించారు.వరంగల్ నగరంలోని ప్రాంతాలను పరిశీలించిన అనంతరం హనుమకొండ డిఎంహెచ్ఓ కార్యాలయంలో డి ఎం హెచ్ వో లు,ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరిస్థితిని సమీక్షించిన అనంతరం వచ్చే వారం రోజులపాటు వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని , కలుషిత నీరు కలుషిత ఆహార పదార్థాల వలన అలాగే దోమల వలన వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ ఉండాలని, ప్రోగ్రాం అధికారులు క్షేత్రస్థాయిలో గృహ సర్వే, వైద్య శిబిరముల నిర్వహణ, పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడంలో వైద్యాధికారులు, సిబ్బందితో సమన్వయంగా పని చేయించాలన్నారు.నీటి నిల్వల వలన లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి కార్పొరేషన్ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ యాంటీ లార్వా నివారణ చర్యలు అలాగే ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి సాంబశివరావు అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు , టీబీనియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్త దార్ అహ్మద్ , డాక్టర్ జ్ఞానేశ్వర్,డాక్టర్ మంజుల, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, వరంగల్ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య , డాక్టర్ మోహన్ సింగ్,డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయరాజ్ డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.బ

# వివరాల నమోదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీల్లో వరద ముంపుతో ఇండ్లు, సామగ్రి, ఇతరత్రా నష్టం కలుగగా శనివారం సర్వే బృందాలు సేకరించిన వివరాలను కలెక్టరేట్ కార్యాలయంలో కంప్యూటరీకరణ చేస్తుండగా ఆదివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. డేటా ఎంట్రీ సిబ్బంది ముంపు కాలనీల్లో నష్టపోయిన వారి వివరాలను నమోదు చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన అన్ని వివరాలను డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. సర్వే వివరాలను సోమవారం నాటికి ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ధర్నా



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ (బీజేపీ), సంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీల పిలుపుమేరకు ఆదివారం బొల్లారం మున్సిపాలిటీలో సిఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి భారతదేశ సైన్యం, ఆపరేషన్ సింధూర్ గురించి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారీ, అఖిల్, యోగేశ్వర్, శివ,అరుణ్, బన్నీ, సమీర్, అంబుజ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

-బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): 900 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చలగాట మాడుతోందని, ఫీజు బకాయిలు చెల్లించకుండా కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యాసంస్థల సమైక్య ఆధ్వర్యంలో చేపట్టే సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. విద్యార్థులు, విద్యాసంస్థల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు బకాయిలను విడుదల చేయాలి, లేకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి దేవాలయాల్లో ప్రత్యేక పూజా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ ప్రాంతంలో ఉన్న సమిష్టి దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిపర వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రత్యేకంగా హాజరై వివిధ ఆలయాల్లో పూజలు చేసి దేవతల ఆశీర్వాదం పొందారు..ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫససుద్దీన్ పాల్గొన్నారు..బోరాబండలో అన్ని దేవాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండడం విశేషం. అక్కడ ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయం, సాయిబాబ ఆలయం, అమ్మవారి ఆలయం సహ పలు దేవాలయాల్లో పూజలు జరిపి, ప్రత్యేకపూజలు చేశారు..తరువాత వారు స్థానిక భక్తులతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం పంచారు. వారితో పాటు అన్నప్రసాదం స్వీకరించారు, భక్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే ని ఆత్మీయంగా స్వాగతించి, వారి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు...



# ఉచిత మెగా హెల్త్ క్యాంప్ లో విశిష్ట అతిధిగా

పాల్గొన్న..కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో, మెడిప్రిక్స్ ఫార్మసీ ఆధ్వర్యంలో, శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ లో విశిష్ట అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేసిన టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణని, మెడిప్రిక్స్ ఫార్మసీ యాజమాన్యన్ని, శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ యాజమాన్యన్ని ఈ సందర్బంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు టీపిపిసీ స్పోక్ పర్సన్ మైదాం బాలకృష్ణ, రాజా రాజేశ్వరి నగర్ కాలనీ అధ్యక్షులు సుద్దపల్లి విజయకృష్ణ, మధు ముదిరాజ్, సంతోష్, రమణ, విశ్వేశ్వర రావు, సతేందర్ సింగ్, అజయ్ సింగ్, కే. శ్రీనివాస్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్:స్కాలర్షిప్ విడుదల చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు గెదేకు వినతి పత్రం ఇచ్చి నిరసనరేపు జరిగే ఆఫీసు ముట్టడిని విజయవంతం చేయాలితెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు గేదెకు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న, విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు... స్కాలర్షిప్లు విడుదల చేయాలని రెండు సంవత్సరాల నుంచి ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తున్న కనీసం ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించడం లేదని మండిపడ్డారు.. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక రకాల సమస్యల మీద వినతి పత్రాలు ఇచ్చిన వాటి పట్ల కనీసం ఎమ్మెల్యేలు సమస్యను పరిష్కరించడం లేదని అన్నారు.. కనీసం విద్యార్థుల సమస్యలు విందానికి ఎమ్మెల్యేలు ముందుకు రావడం లేదని అన్నారు.. అందువలనే ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గేదెలకు వినతి పత్రాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు..రేపు ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జరిగే ఎమ్మెల్యే క్యాంపస్ ముట్టన్ని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు భాషాపాక పవన్, గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు వంశీ ,అనిల్ ,వినయ్ ,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

# 1లక్ష 30 వేల రూపాయల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం : పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం 14వ వార్షికోత్సవం సందర్భంగా డిఆర్పిసి భవనం నందు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు . రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విజయం సాధించేలా కృషి చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ రాజకీయంగా లేరని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు . అనంతరం సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగరాజు , మోతుకూరు జానకి రాములు , ఉదారి గోపాల్ రావు , బండారు వెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణమూర్తి , రచ్చ రామారావు , పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .



# ప్రగతి వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం తరగతులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) మహబూబ్ నగర్ జిల్లా , బాలానగర్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎం. జానకిరామ్ రెడ్డి తో కలిసి వ్యక్తిత్వ వికాసం తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువు పట్ల తీసుకోవలసిన మెలుకువలు సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కూలి పనులకు పోయి చదివిస్తున్న సంగతి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. తల్లిదండ్రులు సమాజంలో తలవంచుకునేలా ప్రవర్తించరాదని విద్యార్థుల బాధ్యతలు గుర్తు చేశారు.స్వామి వివేకానంద చెప్పినట్లుఉక్కులాంటి శరీరం విద్యార్థులు కలిగి ఉన్నప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణ కల్పించారు. మంచి ఆరోగ్యం కావాలంటే, చక్కని ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలనీ, ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్ తినటం వల్ల అనారోగ్యం పాలవుతామని భోదించారు. జీవితంలో గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారిని స్ఫూర్తిగా తీసుకుని వాళ్ళ దారిలో నడవాలని, పరీక్షలలో విఫలంఅయితే కుంగిపోరాదు అని విద్యార్థులు కు ప్రేరణ కల్గించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళి కృష్ణ, ఎడ్యుకేషన్ మేనేజర్ జగదీష్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లింగం, లెక్చరర్లు బృందం మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు ఇలాంటి ప్రోగ్రామ్స్ పెట్టడం తమలో చదువుకోవాలన్న కోరిక పెరిగిందని ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలనీ జానకిరామ్ రెడ్డికి మరియు ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గొప్ప మనసు చాటుకున్న మిత్రులు ప్రమాదంలో గాయపడిన నాగరాజు

మిత్రుడు నాగరాజు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయల అందజేసిన గూడ్స్ వెహికల్ యూనియన్ సభ్యులు






( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ గూడ్స్ వెహికల్ యూనియన్ అసోసియేషన్ సభ్యుల్లో ఒకరైన నాగరాజుగత 15 రోజులకు క్రితం తోటి మిత్రుడు నాగరాజు కి చిన్న యాక్సిడెంట్ జరగడం వలన అతనికి తల మీద గాయం కావడంతో అతని పరిస్థితి చాలా విషమంగా ఉంది. కాబట్టి ఈ విషయాన్ని గమనించిన తోటి మిత్రులు గూడ్స్ వెహికల్ యూనియన్ సభ్యులందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయంగా నాగరాజు హాస్పిటల్ దగ్గరికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా తమకు తోచిన విధంగా నాగరాజు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తమ యొక్క మిత్రులు అందరూ కలిసి 30.000, రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. తమ తోటి స్నేహితుడు త్వరగా కోలుకోవాలని, కోరుకుంటూ షాద్నగర్ గూడ్స్ వెహికల్ యూనియన్ తరపున ధన్యవాదాలు

# పేదల పట్ల ఒకలా ధనవంతుల పట్ల మరొకల వ్యవహరించడమేనా హైడ్రా గొప్పతనం

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మూసి నదిపై నిర్మిస్తున్న

భవనాలను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు సందర్శించిన మాజీ

మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎమ్మెల్యేలు సుధీర్

రెడ్డి,లక్ష్మారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్, కార్తీక్ రెడ్డిబి



(లోకల్ గైడ్ షాద్ నగర్)హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినడమే కాకుండా,ఎంతో మంది ఎన్నో ఏళ్లుగా కష్టపడి సంపాదించి కట్టుకున్న ఇళ్లను కులగొట్టి పేద ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నార్సింగ్ లోని మూసినది పై నిర్మిస్తున్న భవనాలను బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులు పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారిపట్ల మరియు ధనవంతులు పట్ల ఒకేలాగ వ్యవహరించాల్సిన హైడ్రా పేదవారి ఇళ్లను కులగోడుతూ,మూసీ నదిపై నిర్మిస్తున్నాన ఇలాంటి భారీ భవనాల జోలికి వెళ్లకుండా ఉండడం పట్ల ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందని ఇది కేవలం పేదవారి ఇల్లు కూలగొట్టి పెద్దవాల నుండి డబ్బులు దండుకోవడానికి రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.

# గోకుల్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో -ఘనంగా యాదవ వనభోజన మహోత్సవం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): కుత్బుల్లాపూర్ గోకుల్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాసం సందర్భంగా నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనం, వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..యాదవుల ఐక్యతే బీసీల రాజ్యాధి కారానికి దారి తీస్తుందని, యాదవ నాయకులు ముందుకు వచ్చి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన గోకుల్ యాదవ్ సంఘ సభ్యులను ఆయన అభినందించారు. యాదవ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున హాజరై వనబోజన మహోత్సవాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో సినీ నటి కరాటే కళ్యాణి, సర్పంచ్ ల ఫోరం వ్యవస్థాపకుడు భూమన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు అందెల కుమార్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, రవి యాదవ్, శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పకృతిలో పయనం కార్తీక వనభోజనం వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఐక్యత చాటడం కోసం వనభోజనా కార్యక్రమం నిర్వహించినట్టు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఇమ్మడి పరమేశం జిల్లా అధ్యక్షులు పొగాకు నాగరాజులు వెల్లడించారు.వీర శైవ లింగాయత్ లింగపల్లి సంఘం నల్లగొండ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో ఆదివారం ప్రాచీనమైన పవిత్రమైన చారిత్రక స్థలమైన, పురాతన దేవాలయం పానగల్లు శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి క్షేత్రంలో వనభోజనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పరుగుల జీవితానికి కాస్త ఆట వేడుకగా ఒకరోజు పకృతిలో మనమేత్తం కావడం కోసం వీరశైవ లింగాయత్ లింగ బలిజ బంధువులందరూ ఒక దగ్గర కలిసి ఆనందంగా సంతోషంగా ఆ పరమేశ్వరుని సన్నిధిలో దవ్య భక్తుతో నిర్వహించుకుంటున్నామన్నారు.. ప్రతి ఒక్కరు ఐక్యత చాటుతూ ముందుకు సాగాలని కోరారు. ఇదే మాదిరిగా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు మహిళలకు చిన్నారులకు క్రీడా పోటీలు నిర్వహించినట్టు వెల్లడించారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దర్శకత్ కోటి కోశాధికారి వర ప్రసాద్ సంఘం పెద్దలు ఉప్పు శేఖర్ ,మిరప మల్లయ్య ,పత్తి వినయ్, ఎమ్మటి లింగప్ప, ధర్మ శెట్టి బుగ్గయ్య, జుంజురీ చందు తదితరులు పాల్గొన్నారు.





## వెంగళరావు నగర్ లో ఇంటింటా ప్రచారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డోర్ టూ డోర్ క్యాంపెయిన్

హైదరాబాద్ నవంబర్ 2 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రచారంలో జోరు పెంచారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి యాదగిరి నగర్ లో ఇంటింటికీ వెళ్ళి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ కు ఓటేయాలని కోరారు.

## పేదల పట్ల ఒకలా ధనవంతుల పట్ల మరొకల వ్యవహరించడమేనా హైడ్రా గొప్పతనం

జిమూసి నదిపై నిర్మిస్తున్న భవనాలను సందర్శించిన

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు సుధీర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): హైదరాబాద్లో హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినడమే కాకుండా ఎంతో మంది ఎన్నో ఏళ్లుగా కష్టపడి సంపాదించి కట్టుకున్న ఇళ్లను కులగొట్టి పేద ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు ఆరోపించారు. ఆదివారం నార్సింగ్ లోని మూసినది పై నిర్మిస్తున్న అక్రమ భవనాలను బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులు పరిశీలించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలపట్ల ఒకలా, ధనవంతుల పట్ల ఒకలాగ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరుస్తుందని ఆరోపించారు. హైడ్రా పేదవారి ఇళ్లను కులగొడుతూ,మూసీ నదిపై నిర్మిస్తున్నా భారీ భవనాల జోలికి వెళ్లకుండా ఉండడం పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటో ఇట్టే అర్థమవుతుందన్నారు. ఇది కేవలం పేదవారి ఇల్లు కూలగొట్టి పెద్దవాళ్ల నుండి డబ్బులు దండుకోవడానికి రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా గెలిచేందుకు ప్రజలకు తప్పుడు హామీలను ఇస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

డిఈఈ కిరణ్ కుమార్...వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టం అన్నారు. మరమ్మత్తు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి అన్నారు.గత నెల అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు





కట్ట తెగింది అన్నారు. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి అని వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. అదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్టకి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించం అన్నారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నవ్యా భాను క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించాం అని తెలిపారు.

## మున్సిపల్ టౌన్ హాల్ లో నవంబర్ 2,3 లో వి.మనోహర్ రెడ్డి, వి.నారాయణ చారి ఆధ్వర్యంలో

శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 417వ జయంతి వేడుకలు





మహబూబ్‌నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి): టౌన్ హాల్ లో శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 417వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ హైదరాబాదు వారి సౌజన్యంతో శ్రీ మిత్ర కళా నాట్య మండలి (రి.నెం.1240) ఆధ్వర్యంలో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా "శ్రీకృష్ణ రాయబారము" నాటక ప్రదర్శనతో పాటు పిల్లల నాటిక "మాకూ స్వాతంత్ర్యము కావాలి (అతల సుంచి)", అలాగే నాట్యం అకాడమీ, శ్రీ నటరాజ డ్యాన్స్ అకాడమీ, అన్నమయ్య సంకీర్తనాపాలి బృందాల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని వి.నారాయణ (ప్రధాన కార్యదర్శి), వి. మనోహర్ రెడ్డి, ఎ. ప్రభాకరాచారి (ఆర్గనైజర్), వి.వి.రాంరెడ్డి (ట్రూప్ మేనేజర్) పందరాచారీ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. నారాయణ, కె.చెన్నరెడ్డి, సి.బాలకృష్ణయ్య, వి.పెద్ద నారాయణ, జి.రామేదర్ గుప్తా, బి.కృష్ణ, జగదీష్, నాట్యమండలి వారు, కళాకారులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌పేట్‌లో కేకే సర్వే పై ఫిర్యాదు





జూబ్లీహిల్స్, నవంబర్ 2:(లోకల్ గైడ్ ప్రతినిధి) షేక్‌పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ ఫిర్యాదు చేశారు. నిన్న కొన్ని టెలివిజన్ ఛానెల్స్‌లో కేకే సర్వే పేరుతో ఒక పార్టీకి అనుకూలంగా ఫలితాలు చూపిస్తూ ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఈ సర్వే ద్వారా ఓటర్లను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని, ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయాలనే ఉద్దేశంతో ఈ సర్వేను నిర్వహించారని నరేందర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మణుగూరులో బిఆర్ఎస్ కార్యాలయాన్ని తగులబెట్టడం హేయమైన చర్య

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దాడులకు భయపడం



జూలూరుపాడు : లోకల్ గైడ్ :గులాబీ సైనికుడు బానోతు రాము నాయక్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఓరవలేకనే మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తగలబెట్టడం హేయమైన చర్య అని గులాబీ సైనికుడు రాము నాయక్ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్ పార్టీ రావడం తధ్యమని ,ఎన్ని దాడులు చేసినప్పటికీ వెనకడుగు వేసే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు వ్యతిరేకత చూపుతున్నారని, ఇలాంటి దుస్థితిని తట్టుకోలేకనే కాంగ్రెస్ చేనులు టిఆర్ఎస్ కార్యకర్తలపై కార్యాలయాలపై దాడులకు ప్రతిచర్యగా ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఎన్కతలలో రుద్ర మైసమ్మ తల్లిని కూల్చివేస్తే ఇక ఉద్యమమే

- మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం
- ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం రైతుల భూములను స్వాధీనం
- ఎన్కతల గ్రామ రైతులను నమ్మించి మోసం చేసిన అధికారులు

బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాం



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో మాదిగోని గుట్ట ప్రాచీన మైన గుడి చరిత్ర పరిసర ప్రాంత ప్రజలు కార్యకర్తలు హిందూ బంధువులు బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాంతో కలసి వచ్చి గుడి చరిత్ర వివరంగా వారికి జరిగిన అన్యాయాలను వివరించారు. సమాజానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాదిగోనీ గుట్టలో రుద్ర మైసమ్మతల్లీ



చాలా పవిత్రమైన దేవస్థానం కూల్చడం కుట్ర చేస్తే ఇక ఉద్యమమే అని అన్నారు.అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు గురి చేస్తే బజరంగదళ్ ఎట్టి పరిస్థితుల్లోనైనా పోరడడానికి సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరించారు. 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంనికి సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా గుడికి కేటాయించిన 11 ఎకరాల భూమిని భూమి పోయిన రైతులకు ప్రతి ఇంట్లో ఒక జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జి శివరాజ్ ప్రధాన కార్యదర్శి మాధవి కార్యదర్శి లక్ష్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి రాఘవేందర్ మీడియా ఇన్చార్జి మోహన్ రెడ్డి విజయలక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి కొండల్ రెడ్డి శ్రీనివాస్ శ్రీకాంత్ ఎన్కతల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మున్నూరు కాపుల సంఘీభావం



హైదరాబాద్ నవంబర్ 2 :(లోకల్ గైడ్ (ప్రతినిధి) మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్ , ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి,సత్తు మల్లేష్ ,ఆకుల లలిత,శ్యామ్ మోహన్, వాసాల రాజు, తూము వినయ్ కుమార్,మిర్యాల రాఘవ రావ్ ఇతర ముఖ్య నేతలు..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులు..నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు,కాపులు ఐక్యం..

### టీపీసీసీ చీఫ్ పాయింట్స్

రాహుల్ గాంధీ సందేశం ఉద్యమంగా మారిందిరాహుల్ గాంధీ ఆకాంక్ష ఎవరు ఎంత నిష్పత్తిలో ఉన్నారో వారికంతా నినాదం ఉద్యమంగా మారి ఊతమిస్తున్న సందర్భంబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు బలం ఇచ్చింది రాహుల్ గాంధీ ఆకాంక్ష తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తీరును యావత్ దేశం గమనిస్తోందికాంగ్రెస్ పార్టీ బీసీలకు నాయకత్వ అవకాశాన్ని కల్పించిందిబిఆర్ఎస్ లో బీసీ బిడ్డలను రాష్ట్ర అధ్యక్షులుగా చేయగలరా?మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బీసీ బిడ్డ హనుమంతు రావును పిసిసి అవకాశం కల్పించారు. అప్పుడు ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్గా ఉన్నానుబీసీ బిడ్డలను రాష్ట్ర అధ్యక్షులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది బీసీలు ఏకం కారనే భరోసా బిజెపి బిఆర్ఎస్ పార్టీల్లో ఉంది ప్రతి ఒక్కరికి కులాభిమానం ఉన్న పర్వాలేదు కానీ కులపిచ్చి ఉండకూడదు బీసీలు ఐక్యంగా ఉంటేనే బలం బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ రిజర్వేషన్లు చట్టంగా మారుతుంది బీసీలు ఏకమైన రోజు తిరుగుండదు బీసీ నినాదం బలంగా ఉన్న సమయంలో అధిష్టానం బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ టికెట్ ఇచ్చిందిబీసీలందరూ ఏకమై బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలినవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోకుంటే బీసీ రిజర్వేషన్ల గురించి మీరు ఏం మాట్లాడతారని ప్రశ్నిస్తారూ నవీన్ యాదవ్ గెలుపు మనందరికీ ప్రతిష్ఠాత్మకం నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపించుకొని బీసీల తడాఖా చూపే అవకాశం వచ్చింది

## రైతులందరూ సీసీఐని సద్వినియోగం చేసుకోవాలి.

- రైతుల సౌకర్యార్థం ఏర్పాట్లన్నీ పూర్తి.
- కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య వెల్లడి.
- స్థానిక నాయకులతో కలిసి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.



లోకల్ గైడ్/ తాండూర్: రైతులందరూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య సూచించారు. ఆదివారం పెద్దేముల్ మండల పరిధిలోని మారెపల్లి గేటు దగ్గర ఉన్న సుమిత్ర కాటన్ మిల్లు, మంగళం జిన్నర్ పత్తి మిల్లులను స్థానిక నాయకులతో రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... రైతుల సౌకర్యార్థం పది రోజుల ముందుగానే ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాళ్ళన్నారు. ముఖ్యంగా రైతులు గమనించాల్సింది... ముందుగా మొబైల్లో కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా ఓటీపీ వస్తుంది. ఓటిపిని పత్తి కొనుగోలు కేంద్ర యజమానులకు తెలుపగా మీ



యొక్క రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని సూచించారు. అదేవిధంగా మరొక ముఖ్యమైన విషయం పత్తి విక్రయదారులు మొదటగా సుమిత్ర పత్తి కొనుగోలు కేంద్రంలో విక్రయించాలి. సుమిత్ర పత్తి కొనుగోలు కేంద్రానికి ఎల్-1 అని... అంటే ఇందులో 2400 క్వింటాళ్ల వరకు పత్తి విక్రయించేందుకు టార్గెట్ ఉంటుంది. అనంతరం ఎల్-2 మంగళం జిన్నర్ కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని ప్రతి రైతు ఇట్టి విషయాన్ని గమనించాలని తెలిపారు.ఇప్పటికే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాము. ఎవరైనా పత్తి విక్రయించాలనుకుంటే, రెండు పత్తి కొనుగోలు కేంద్రాలలో ఎక్కడికైనా వెళ్లి, మీ యొక్క పూర్తి వివరాలు నమోదు చేసుకుంటే, పత్తి కొనుగోలు కేంద్రం పేరు, సమయం, తేదీ తోపాటు పూర్తి వివరాలు మీకు మొబైల్ లోనే కనిపిస్తాయని స్పష్టీకరించారు.కపాస్ కిసాన్ యాప్ తప్పనిసరి.పత్తి విక్రయదారులు తప్పనిసరిగా మొబైల్ లో యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. లేదంటే పత్తి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ఆధార్, అకౌంట్ తదితర వివరాలు నమోదు చేసుకుంటే సరిపోతుంది. దీంతో పత్తి కొనుగోలు కేంద్రం పేరు తేదీ సమయం పూర్తిగా తెలుస్తుంది. తద్వారా పత్తి ఎప్పుడు ఎక్కడ విక్రయించాలనే పూర్తి వివరాలు రైతులకు తెలుస్తాయని మార్కెట్ కమిటీ సెక్రటరీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, ఇక్బాల్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మైపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, గోపాల్ రెడ్డి, సిసిఐ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు జరిగే అన్యాయాలను అరికట్టడానికి మహిళలు రాజకీయాలు చెయ్యాలి

బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. అందరికి సుపరిసితురాలు సమాజం పట్లా అవగాహన కలిగిన మహిళా పసల రమణ బహుజన్ సమాజ్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ పసల రమణకి పార్టీ కండువా కప్పి గౌరవంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ పట్ల, పార్టీ సిద్ధాంతం పట్ల, పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన పసల రమణ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరారని, ఆమె చేరికనూ శుభ పరిణామంగా బీ ఎస్ పీ పార్టీ భావిస్తున్నాదని అన్నారు. మహిళలను గౌరవించడం పట్లా బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు ముందు అడుగులో ఉంటుందని, రమణ కుటుంబానికి పార్టీ నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. మహిళల చట్టాలు భారత రాజ్యాంగంలో పకడ్బందిగా ఉన్నప్పటికి వారి పై జరుగుతున్న అత్యాచారాలు ఆగడం లేదని అయనన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలంటే మహిళలు మొత్తం బెహన్ జీ మాయావతిని నిదర్శంగా తీసుకొని, ఆమె అడుగుజాడల్లో నడవాలని అయన కోరి, తద్వారానే మహిళల చట్టాలను కాపాడుకోగలమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కోశాధికారి బాషా, కార్యదర్శి కుమారి, ఈసీ మెంబెర్ విజయ్, సోషల్ మీడియా ఇంచార్జి పవన్, సుశీల,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అక్రమ కొనుగోలుపై దళారి వ్యవస్థను జిల్లా కలెక్టర్ అరికట్టాలి

ఆదివాసి సంఘాల సమన్వయ

కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మన్ పాయం



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గుంపెనగుడెం గ్రామంలో ఇర్పరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జాయింట్ యాక్షన్ కమిటి కో చైర్మన్ పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీలో ధాన్యం కొనుగోలుపై దళారీలు విచ్చలవిడిగా ఆదివాసి ప్రజానికంను మోసం చేస్తూ, వడ్లు కొనుగోలులో తేమశాతం వంకతో, పచ్చి వరి ధాన్యం కొనుగోలులో దళారీ వ్యవస్థ ఏకమై ఆదివాసి రైతుల్ని ముంచడానికి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే సీసీ కొనుగోలు కేంద్రాలు అర్హులైన ఇందిరా క్రాంతి మహిళ సంఘాలతో కేంద్రాలు ఏర్పాటు చేసి, దాని ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, మొంథా తుఫాను కారణంగా నష్టం జరిగిన ఆదివాసి రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో దళారీ వ్యవస్థ సిండికేట్ అయి రైతులను నట్టేట ముంచడానికి పూనుకున్నారని అన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వం పై ఆదివాసి సంఘాలు పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ కో- కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర, గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ దొర, చర్ల జేఏసీ నాయకులు, నూప రమేష్, తుర్రం రాజు, సోడి రాజేష్, తుర్రం రవి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

జనరల్ న్యూస్

సోమవారం- 03-నవంబర్, -2025

## పంట నష్టపోయిన రైతుల వివరాలను త్వరగా అంచనా వేయండి, నివేదికను అందజేయాలి... కలెక్టర్

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): వరద ముంపుతో వంగపహాడ్ పరిధిలో దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్,హనుమకొండ : మొంథా తుఫాను వల్ల భారీ వరదల కారణంగా నష్టపోయిన పంటల వివరాల అంచనాను వ్యవసాయ అధికారులు త్వరగా పూర్తి చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు.ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో వరదలతో నష్టం జరిగిన వరి పంట పొలాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ముంపు ప్రభావంతో ఏయే పంటలకు ఎంతెంత నష్టం జరిగిందనే వివరాలను వ్యవసాయ



అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంగపహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో పంటలు నష్టపోయి పొలాల వద్ద ఉన్న వంగపహాడ్, బైరాన్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులతో కలెక్టర్ మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధైర్య పడొద్దన్నారు. పంటలకు జరిగిన నష్టం వివరాల నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ముంపుతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సర్వే నెంబర్ల ప్రకారం అంచనా వేసి నివేదికను త్వరగా అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలన్నారు. బైరాన్ పల్లి - వంగపహాడ్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు వరద ధాటికి దెబ్బతినగా జిల్లా కలెక్టర్ పరిశీలించి త్వరగా మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలు పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఆదిరెడ్డి, ఏవో అనురాధ, ఏఈఓ అనూష, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ముళ్ల పొదల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్.

- పొంచివున్న ప్రమాదం.

- చూసి చూడనట్టు విద్యుత్ అధికారుల తీరు.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలో ఓ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ముళ్ళ పొదల మధ్య దర్శనమిస్తుంది. పూర్తి వివరాలు... మండల కేంద్రంలోని ఎస్సీ కాలానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా ముళ్ల పొదల మధ్య కొట్టుమిట్టాడుతుంది. ముళ్లపొదల కొమ్మలు విద్యుత్ వైర్లకు తాకడంతో నిత్యం విద్యుత్ సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు మంటలు కూడా చెలరేగిన్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఇదిలా ఉంటే... నిత్యం ఇదే మార్గం గుండా విద్యుత్ అధికారులు తిరుగుతుంటారు కానీ, మాకు ఎలాంటి సంబంధం లేదు అనే విధంగా విద్యుత్ అధికారుల తీరు కాలనీవాసులను విస్మయానికి గురిచేస్తుంది. ప్రమాదం జరగక ముందే, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విద్యుత్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (03/11/2025) రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాటి ప్రజావాణి రద్దు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రకటనలో వెల్లడించారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి.. ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది..తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి..ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను అందరూ గౌరవించాలి..రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది....

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో భౌతిక దాడి హేయమైన చర్య

పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్



పెద్దపల్లి , నవంబర్ 02: (లోకల్ గైడ్) పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర 36 వ సర్వ సభ్య సమావేశంలో నాపై భౌతిక దాడి హేయమైన చర్యపి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ అన్నారు. గత జూన్ నెలలో సంఘ నియమావళికి విరుద్దంగా సంఘం నుండి సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోర్ట్ కు వెళ్లి ఆ సస్పెన్షన్ ఎత్తివేస్తూ వచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఇచ్చేందుకు జిల్లెల్లగూడ లోని సామ యాదిరెడ్డి గార్డెన్స్ కు వెళ్లి వారికి అందచేస్తున్న క్రమంలో ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఆజ్ఞల మేరకు వివిధ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తనపై భౌతిక దాడి చేసి చంపుతామని బెదిరించారని వారు తెలిపారు. ఇలా ఒక సంఘ సర్వసభ్య సమావేశంలో భౌతిక దాడులకు దిగడం, చంపుతామని బెదిరించడం, కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించడం హేయమైన చర్య, పిరికిపంద చర్య అని వారు అన్నారు.ఇలా భౌతిక దాడులను చేసి, వ్యక్తులను బెదిరించి,కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించడం ద్వారా ఏమి సాదించలేరని ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగానికి లోబడి పని చేసినపుడే సంఘం సంస్కరించబడుతుందని వారు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 42 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో యోగంగా విశేష కృషి చేశారు.

మాజీ ఎమ్మెల్సీ అలుగువిల్లి నర్సిరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్.).తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నలగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చొల్లేటి యోగేంద్రనాథ్ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన 42 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో యోగేంద్రనాథ్ విశేష కృషి చేశారని అందరూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల ను బలో పేతం చేయడానికి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంపుదలలో కృషి చేస్తూ పనిచేయాలని ప్రభుత్వ బడి పేదల బడి కాదని అన్ని వర్గాల ప్రజలు చదివే బడి అని ఇటువంటి బడులను సంస్కరించడంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంబిస్తుందని పిల్లలు ఉన్న ఆవాసాలలో బడులు లేవని, బడులు ఉన్నచోట పిల్లలు లేరని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక అనేక వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హైదరాబాదులో ఎల్కేజీ కి 8 లక్షల ఫీజు వసూలు చేయడం దారుణమని ప్రవేట్ బడులలో ఏసి సౌకర్యాన్ని కల్పించినంత మాత్రాన విద్యా ప్రమాణాలు ప్రమాణాలు మెరుగు పడయని సమాజంలో అంతరాలు పోవాలంటే కి సమానమైన నాణ్యమైన విద్య ప్రభుత్వ రంగంలోనే సాధ్యమని ప్రైవేట్ బడులలో ఎన్రోల్మెంటు పెరగకపోతే టీచర్ల మీద ఆ నెపాన్ని నెట్టివేయడం సరికాదని వందమంది లో 60 శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదివించాలంటే అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 60 శాతం రెండే బిల్డింగ్లలో నడుస్తున్నాయని అటువంటి వ్యవస్థను తొలగించాలని వాటిని బాగు చేసేది చదువు కాదని ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలను ఇక సదుపాయాలను అన్ని రకాల ఉపాధ్యాయులను నియమించినప్పుడే విద్యాభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వాలు వృధా ఖర్చులు చాలా రకాలుగా చేస్తున్నదని వృధా ఖర్చులను తగ్గించినట్లయితే ప్రభుత్వ విద్యారంగానికి ఎక్కువ నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 లో ఆర్థిక సామాజిక అసమానతలు తొలగాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారని సమాజంలో అంతరాలు తొలగాలంటే పిల్లలందరూ ఒకే బడిలో నీ చదవాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కేయఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వం విద్యకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఈ సమావేశానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటేశం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ,రాష్ట్ర సహకార శాఖ రిటైర్డ్ అడిషనల్ రిజిస్టర్ సొల్లేటి బాలరాజు, తెలంగాణ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ ఎఫ్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు జిల్లా సమగ్ర శిక్ష నల్లగొండ జిల్లా ఏయంవో ఆర్ రామచంద్రయ్య శిక్ష సీఎంవో కే రవీందర్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నడపరాజు వెంకన్న, సన్మాన గ్రహీత గురువు సీనియర్ రిటైర్డ్గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగరాజు లక్ష్మీనరసింహారావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొండ కింది అంజిరెడ్డి, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, చందంపేట ఎంఈఓ పగిడిపాటి నరసింహ, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ , సిహెచ్ రామలింగయ్య, కొమ్మరాజు సైదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.తిప్పర్తి టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎండి కైరుద్దీన్ స్వాగతం పలకగా, ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

## జూబ్లీహిల్స్ లో ఎగిరేది గులాబీ జెండానే..

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న మాగంటి సునీతమ్మ..

ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్ తన మార్క్ ను కొనసాగిస్తూ ఆదివారం వెంగల్ రావు నగర్ లో గడపగడపకు సుడిగాలి పర్యటన చేసింది.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు



హైదరాబాద్ నవంబర్ 2 : (లోకల్ గైడ్ ప్రతినిధి) రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ , మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా లతో కలసి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ వాసులు ఆత్మీయంగా ఆదరించి తమ ఓటు బీఆర్ఎస్ పార్టీకి వేయడంతోపాటు జూబ్లీహిల్స్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పుట్టినరోజు వేడుకలు.



ఖమ్మం జిల్లా మధిర: లోకల్ గైడ్:సామాజిక సేవా కార్యక్రమాల ప్రభావం రాజకీయాలవైపు నడిపించిందని, ఆ నేపథ్యంలోనే అన్న నందమూరి తారక రామారావు గారి ఆశయాలు, ఆలోచనలతో ప్రేరణ పొంది ఆయన స్థాపించిన తెలుగు దేశం పార్టీ లో చేరానని, దరిమిలా మూడు పర్యాయాలు మధిర సర్పంచ్ గా, ఒకసారి మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా ప్రజాసేవ చేసే భాగ్యం కలిగిందని ఖమ్మం పార్లమెటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన, పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సమక్షంలో డాక్టర్ రామనాథం 85వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ రామనాథం మాట్లాడుతూ ఒకవైపు వైద్య వృత్తి కొనసాగిస్తూనే, అంకితభావంతో ఈరోజు వరకు పార్టీలో పనిచేస్తున్నానని, ఎన్ని ఒడిదుడుకులు, ప్రలోభాలు వచ్చినా పసుపు జెండా వదలిపెట్టలేదని, కార్యకర్తలు, నాయకుల కృషి అండదండలతో యిది సాధ్యమైందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు . పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, బోనకల్, ఎర్రుపాలెం, వైరా అధ్యక్షులు దోమందుల సామేలు, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, బోనకల్ కార్యదర్శి మరీదు బకరయ్య, మైనేని రవి సీనియర్ నాయకులు చావా శివాజీ, జంగా గురువులు, చెన్నం స్వామి, భాగం రమేష్, కోనేరు రాణి, మేడేపల్లి రాణి, జయరాజు తదితరులు మాట్లాడుతూ, డాక్టర్ రామనాథం గారు నిబద్ధత కలిగిన నాయకుడని, పదవులు అనుభవించిన కొందరు స్వార్థపరులు పార్టీని విడిచిపెట్టినా, మడమ తిప్పని నాయకుడిగా ,రామనాథం పార్టీకి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలు నిబద్ధత దృష్టిలో పెట్టుకుని ఆయనను రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా నియమించాలని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేసారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని వక్తలు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈసందర్భంగా డాక్టర్ రామనాథం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు.కేశవపట్నం రామయ్య, దేవభక్తుని వెంకట్, చావా రాము, తిరుపతి కృష్ణమూర్తి, వీరవల్లి కోటేశ్వరరావు, పాశం వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి ఈశ్వర్, జమ్ముల కోటేశ్వరరావు, వినుకొండ కృష్ణమూర్తి, మైనీడి జగన్మోహన్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పోతినేని కోటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం అతిథులందరికీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు భోజనాలు ఏర్పాటుచేశారు.

## జాగృతి టీజేటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక మోరం వీరభద్రరావు, జాడి శ్రీనివాస్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మోరం వీరభద్రరావు, జాడి శ్రీనివాస్ నియమితులయ్యారు. టీజేటీఎఫ్ నూతన కమిటీని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదివారం ప్రకటించారు. తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు.తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ అధ్యక్షులు మోరం వీరభద్రరావు,ఉపాధ్యక్షులు బుర్ర రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి శ్రీనివాస్,కోశాధికారి ఘనపురం దేవేందర్,లను నియమించినట్లు వారు తెలియజేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో దుమ్ము రోడ్లకు వాటరింగ్



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : పట్టణంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విపరీతమైన దుమ్ము అలుముకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ పేరుతో ఒక వాటర్ ట్యాంకర్ ను ఏర్పాటు చేసి వాటరింగ్ చేస్తూ ప్రజలకు దుమ్ము లేకుండా చూసేందుకు తమకు తోచిన సహాయం చేస్తున్నామని జనసేన పార్టీ నేతలు దేగల రామచంద్ర ప్రసాద్, వినోద్ లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ లైటింగ్ పనుల్లో రహదారి విస్తరణల పనుల్లో జాప్యం రకరకాల కారణాలు రకరకాల ఊహాగానాలు ఏది ఏమైనప్పటికీ పూర్తిస్థాయిలో వాటర్ రింగ్ చేయడం అనేది ఏదో మొక్కుబడిగా చేస్తున్నారని, ఏదో ఒకసారి రెండుసార్లు అది కూడా పూర్తి ఊరు మొత్తం కాకుండా ఎక్కడో అక్కడ తడిపేసి వెళ్లడం వల్ల నిత్యం రద్దీగా ఉండే అశ్వారావుపేట వాహనాలతో దుమ్ము దూళితో విపరీతమైన కాలుష్యం రోజురోజుకీ పెరిగి ప్రజల్లో ఆరోగ్యం మీద ప్రభావితం చేస్తుందని, అందులో భాగంగా జనసేన పార్టీ నుంచి ఏదో చిరు సాయం జనసేన పార్టీ తరఫునుంచి మా వంతు వాటర్ ట్యాంకర్ ద్వారా రోడ్డుని తడుపుతున్నమని పూర్థి న్యాయం చేస్తామని చెప్పలేము గాని ఏదో ఉడత సాయం చేస్తున్నామని నాయకులు తెలిపారు

## అశ్వారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మణుగూరులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కొందరు కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసిన విషయం తెలుసుకొని నిరసన చేయడానికి మణుగూరు బయలుదేరిన అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులను అడ్డుకొని అరెస్టు చేసి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ కు తరలించిన తీరును బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిందని, నాయకులు రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జిల్లాలోని మరుగున పడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ఖండిస్తు పార్టీకి పార్టీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తున్నారనే భయంతో ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందని భయపడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. రేగా కాంతారావు లేని సమయం చూసి పక్కా ప్రణాళికతో ముందు వేసిన పథకం ప్రకారమే మణుగూరు పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. తక్షణమే ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వ్యక్తులను అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకుని మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. అరెస్ట్ ఐన వారిలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నియోజక వర్గ నాయకులు యుఎస్ ప్రకాష్ రావు అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, నాయకులు దగ్గుమల్ల నరేంద్ర, నక్కా రాంబాబు, తాళం సూరి, ఆరేపల్లి గోవింద్, నందికోల వెంకన్న, సోమని రమేష్, అనుమాస చరణ్, బోనసీ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# కావడిగుండ్ల గ్రామంలో అమరవీరుల సభ - ర్యాలీ



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : సిపిఐ యంఎల్ మాస్ లైన్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కావడిగుండ్ల గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ముందుగా గ్రామంలో అమరవీరుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కంగాల కల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏండ్ల భారత కమ్యూనిష్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర, సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారన్నారు. భారత దేశంలో వర్గ పీడన, దోపిడీ, కులవ్యవస్థ, మతాలు, మూఢనమ్మకాలు, సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన, మెండైన ప్రజాస్వామిక సమాజం రావాలని, సోషలిస్టు సమాజం స్థాపించాలనే ఆశయాన్ని ఎందరో నాయకులు పుణికి పుచ్చుకున్నారన్నారు. ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని



సమాజ మార్పు కోసం వెచ్చించారని, ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారని, పార్టీ అరుణ పతాకాన్ని సమర పతాకంగా నిలబెట్టారన్నారు. ప్రజలను ఉద్యమశీలురుగా తీర్చిదిద్ది, ఎందరో కార్యకర్తలను ఉద్యమ కారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్ది, ముందుకు నడిపించారన్నారు. నిర్బంధాలను, కుట్ర కేసులను, ప్రభుత్వ పోలీసు, భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారని, రైతు, కూలీ, కార్మిక, విద్యార్థి, మహిళా, యువజన, మేధో రంగాలలో కృషి చేసి ఎందరినో రాజకీయ, సిద్ధాంత శీలురుగా తీర్చిదిద్దారన్నారు. వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని వారి రాజకీయ, సిద్ధాంత కృషిని, ఆచరణ శీలతను మరింత మెరుగ్గా, కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుని విప్లవ కృషిని, వారి త్యాగనిరతినీ ఉన్నతంగా కొనసాగిస్తామంటూ ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, నాయకులు బాడిస లక్ష్మణ్ రావు, గొంది లక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యంఎల్ మాస్ లైన్ కావడిగుండ్ల, కన్నాయిగూడెం పంచాయతీల గ్రామ పార్టీ నాయకులు వాసం పోతురాజు, కంగాల కన్నయ్య, ఈదర మోహన్ రావు, మేణ్నీ సోమరాజు, తెల్లం సత్యం, కుంజా భీమయ్య, కొమరం చిన్న లక్ష్మి, సరియం లక్ష్మణ్ రావు, సోడెం లక్ష్ముడు, సన్యాసి పొట్టి, కంగాల సైదమ్మ, మడకం కృష్ణ, కొమరం భీమరాజు, కట్టి సత్తిబాబు, మడకం జోగారావు, జెడ్డి బుచ్చయ్య, కొమరం సింగమ్మ, కారం వెంకటేష్, కంగాల వంగరావు, కొమరం లక్ష్మణ్ రావు, కారం నిలిమ, బన్నీ పార్వతి, మడివి వెంకటలక్ష్మి, ఆకుల రాజు, పోతన సురేష్, తెల్లం వెంకయ్య, కంగాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్యే ప్రతిపక్ష నేత మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు



హైదరాబాద్ నవంబర్ 2 : (లోకల్ గైడ్ ప్రతినిధి) ఆదివారం నాడు బోరబండ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే 10 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పట్టించుకోలేదని విమర్శించారు ఎస్సీ జాతీయ కమిషన్ మాజీ సభ్యులు రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు బిజెపి పార్టీ అభ్యర్థి లంక దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి



ఆయన ప్రజలకు వివరించారుఈ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆయన విమర్శించారు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుప్త సాంబమూర్తి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు ఈ సందర్భంగా గడపగడపకు ప్రచార కార్యక్రమం ఆయన నిర్వహించారు

## నేరాల నియంత్రణ, శాంతిభద్ర పరిరక్షనే పోలీసుల ప్రధాన ధ్యేయం - యోగేష్ గౌతమ్

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ పై పెట్రోలింగ్ నిర్వహించిన డిసిపి , యోగేష్ గౌతమ్ అత్తాపూర్ సిఐ నాగేశ్వరరావు లి ఆకస్మికంగా రౌడీ షిటర్ల ఇళ్ల ను తనిఖీ చేసిన డిసిపి, సి ఐ లు



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): నేరాలు నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే పోలీసుల ప్రధాన ధ్యేయమని రాజేంద్రనగర్ జోన్ డిసిపి యోగేష్ గౌతమ్ అన్నారు. శనివారం రాత్రి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావుతో కలిసి బైక్ పై పెట్రోలింగ్ నిర్వహించారు.. అదేవిధంగా రౌడీ షిటర్ల ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా రౌడీ షీటర్ల దినచర్యను అడిగి తెలుసుకున్నారు. నేరాలకు స్వస్తి పలికి క్రమశిక్షణతో మెలగాలన్నారు. నేరాలను నిరోధించడం తో పాటు శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు గృత నిశ్చయంతో పని చేయాలన్నారు. నేరాల నియంత్రణలో ప్రజలు కూడా భాగస్వాములై పోలీసులకు సహకరించాలన్నారు.



ఎక్కడైనా అనుమానాస్పదంగా తిరిగగే వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే 100 నెంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. పోలీసుల కృషి వల్ల చాలా వరకు నేరాలు తగ్గాయాన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు

అధ్యక్షులుగా కోడెం రవి ప్రకాష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ భవన్లో ఆదివారం జరిగాయి.నూతన అధ్యక్షులుగా కోడెం రవి ప్రకాష్ తిరిగి ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి పిట్ట ఉమాదేవి వ్యవహరించారు.నూతన కార్యవర్గానికి పద్మశాలి జర్నలిస్టుల సంఘం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు వేముల నాగరాజు,ఉపాధ్యక్షులు గడ్డం కేశవమూర్తి,ప్రధాన కార్యదర్శి వల్లాల వెంకటరమణ,కోశాధికారి వేముల సదానందం నేత లు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో స్కూల్స్ లీడర్ షిప్ వర్క్ షాప్ విజయవంతం.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ రావు వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ హెూటల్ అశోక కాన్ఫరెన్స్ హాల్లో ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కూల్స్ లీడర్ షిప్ వర్క్ షాప్ విజయవంత మైందని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ రావు మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా రమేశ్ రావు మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ నిర్వహణలో యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, స్కూల్ మేనేజ్మెంట్ లకు మెలుకువల కోసం స్కూల్ ఫైనాన్స్ అక్సిస్ లీడ్ ఇండియా అపర్చునిటీ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ ప్రాచీ కుమార్ ఆధ్వర్యంలోఉదయం అవగాహన సదస్సు,సెమినార్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్,ప్రధాన కార్యదర్శి రమేశ్ రావు,కోశాధికారి రాఘవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి ముక్తేశ్వర్,కరస్పాండెంట్స్ కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,జెన్నారెడ్డి,రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## “అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



మిడ్జిల్ నవంబర్ 2(లోకల్ గైడ్): మండల పరిధిలోని డీలర్ జంగయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అంబేద్కర్ సంఘం సభ్యులు అంత్యక్రియలకు రూ.20 వేలు, మండల డీలర్ల అసోసియేషన్ సభ్యులు 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దేవయ్య, మాజీ సర్పంచ్ శారదా వెంకటయ్య, మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు సుధా బాల్ రెడ్డి, డిష్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గౌస్, సంపత్ కుమార్, నరేందర్ రెడ్డి, బాలయ్య, రాములు, బుచ్చయ్య, ఆచారి , శేఖర్, జగదీష్, రవీంద్ర, శ్రీనివాస్, ప్రతాప్ , సురేష్, ప్రభు దాసు, వెంకటయ్య, గోపాల్, బాలస్వామి, ఉస్మాన్ ,జహీర్, యాదయ్య, మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.”



## మాదిగలగుట్టపై ఉన్నా రుద్ర మైసమ్మ ఆలయంనుకాపాడు కుందాం

పురాతన ఆలయాలను రక్షించు కోవలసిన బాధ్యత గ్రామంలోని గ్రామంలోని ప్రతి పౌరుని బాధ్యత.బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు.



లోకల్ గైడ్ మోమిన్ పేట. :మాదిగల గుట్టపై ఉన్న పురాతన రుద్ర మైసమ్మదేవాలయం కాపాడుకుంటామని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు అన్నారు. ఆదివారం మోమిన్ పేట మండల కేంద్రంలో నీ ఎన్కతల గ్రామంలోని మాదిగ గుట్టపై ఉన్న రుద్ర మైసమ్మ ఆలయం తొలగించేందుకు ఇండస్ట్రియల్ పార్క్ కోసం రోడ్డు వేయడంను విరమించుకోవాలని ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు డిమాండ్ చేశారు. పురాతన కాలం నుండి రుద్రమైసమ్మ అమ్మ వారికి రైతులు తమ పొలాల్లోపంటలు పండించినప్పుడు అమ్మవారికి మొక్కలు చెల్లించుకునేవారనీ,అలాంటి అమ్మవారి గుడిని తొలగి%శీ%చేకుట్ర అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలను పరిరక్షించేందుకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మైసమ్మ గుడిని పరిరక్షించేందుకు గ్రామస్తులు పార్టీలకతీతంగా సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం ప్రతి హిందువుఇంటి నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. అమ్మవారి గుడి నిర్మించి, 11 ఎకరాల స్థలం కేటాయించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి నాయకులు భాస్కర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, జి శివరాజ్, ప్రధాన కార్యదర్శి మాధవి, కార్యదర్శి లక్ష్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి రాఘవేందర్, మోహన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, విజయలక్ష్మి, శ్రీనివాస్, గొడుగు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ఆసిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయ 5వ వార్షిక మహెూత్సవం

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హసన్పర్తి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ఐదవ వార్షికోత్సవోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మతల్లి సమేత పెద్దిరాజు స్వామి వార్ల కళ్యాణ మహెూత్సవంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థాన కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తరువాత ఎంపీ డా.కడియం కావ్య పెద్దమ్మతల్లి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాఅని



అన్నారు. గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసిన దేవాలయ అభివృద్ధికి, సదుపాయాలపై అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కమ్యూనిటికీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షులు పెద్దమ్మ నరసింహరాములు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, కిరణ్, సురేష్, గంగన్న, రాజు, మహిళ డివిజన్ అధ్యక్షురాలు అనూష ఇతర ప్రజా ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై భీమ్ జై స్వేరోస్ కమిటీ ఎన్నిక



జడ్చర్ల/మిడ్జిల్ నవంబర్ 2(లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గ జై బీమ్ జై స్వేరో కమిటీని ఆదివారం అంబేద్కర్ కళాభవన్లో జిల్లా అధ్యక్షుడు లీడర్ శీను అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. జడ్చర్ల స్వేరో నియోజకవర్గ అధ్యక్షుడిగా గద్ద అభిదర్మ, ప్రధాన కార్యదర్శి ఇలువల లింగం, ఉపాధ్యక్షుడు చిట్యాల కరుణ్, కోశాధికారి ఎర్రోళ్ల శ్రీను, సహాయ కార్యదర్శి పానుగంటి విష్ణు, నిర్వహణ కార్యదర్శి మల్లెపూలు మహేష్,కార్యవర్గ సభ్యులుగా రాజు,వెంకటేష్ లను ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ కమిటీని ఉద్దేశిస్తూ లీడర్ శ్రీను మాట్లాడు తు అక్షరం,ఆర్థికం,ఆరోగ్యం,ఆత్మగౌరవం అనే నినాదాలతో నిరుపేదలైనటువంటి వారికి కుల,మత,లింగ, ప్రాంత భేదాలు లేకుండా స్వేరో నెట్వర్క్ విద్యా వ్యవస్థలో ప్రధానంగా గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని ఈ సందర్భంగా లీడర్ శ్రీను అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల నాగరాజు,మహేష్,శ్రీకాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలి : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, లోకల్ గైడ్ నవంబర్ 2: జూబ్లీహిల్స్ నియోజవర్గంఅభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.ఆదివారం ఆయన జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఎలక్షన్ క్యాంపెన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో భాగంగా యూసఫ్ గూడా, బోరబండ లోని గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అమలవుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. నియోజకవర్గం ప్రజలు ఈ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ కు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 138 మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, నాయకులు మంద భాస్కర్, చందు, 138 డివిజన్ జనరల్ సెక్రటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ మల్కాజ్గిరి సర్కిల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ అజయ్, ప్రేమ్, మహమూదా బేగం, తనీష్, అశోక్, అనీష్, రిషి, నీరజ్ తదితరులు పాల్గొన్నారు

## సాయిరెడ్డి నగర్ కాలనీలో దుర్గా డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

-హజరైన మల్కాజిగిరి

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



అల్వాల్ , లోకల్ గైడ్ నవంబర్ 2: అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలోని సాయిరెడ్డి నగర్ కాలనీలో అపోలో డయాగ్నోస్టిక్స్ ల్యాబ్స్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా డయాగ్నోస్టిక్ సెంటర్ను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ లతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్థానికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అతిథులకు ఘనస్వాగతం పలికారు. కాలనీ ప్రెసిడెంట్ దిలీప్, అతని బృందం, స్థానికులు లతో కలిసి, ఈ కార్యక్రమానికి హజరైన నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సర్వేష్ యాదవ్, సహదేవ్, ఆనంద్, రమేష్, నర్సింగ్, స్వామి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేటలో గోండ్ రాణి దుర్గావతి 501 వ జయంతి

హాజరైన ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : ఆదివాసి గోండ్ రాణి దుర్గావతి 51వ జయంతి సందర్భంగా ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివాసి 9 తెగల మహిళల సాధికారత - అభివృద్ధి సదస్సు అశ్వారావుపేట పట్టణ పరిధిలోని కొమరం భీం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ముందుగా అశ్వారావుపేట సెంటర్ నుండి కొమరం భీం ప్రాంగణం వరకు ఆదివాసి మహిళల భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర మహిళా శక్తి అధ్యక్షురాలు కురసం పద్మజ, ఆదివాసి మహిళా నాయకురాళ్ళు పూసం వెంకటలక్ష్మి, గుమ్మడి అనురాధ, ఇరప అనసూర్య, పూసం నీరజ తదితరులు మాట్లాడుతూ గోండు రాణి దుర్గావతి మధ్య భారతదేశంలో గోండ్వానా రాజ్యాన్ని పాలించిన ఒక వీరనారి అని, రాణి దుర్గావతి 501 వ జయంతిని ఈరోజు జరుపుకుంటున్నామని, ఆనాటి నుండే ఆదివాసీలు స్వయం ప్రతిపత్తి కోసం ఎన్నో యుద్ధాలు పోరాటాలు చేశారని, మన ప్రాంతంలో సమ్మక్క, సారలమ్మ, కొమరం భీమ్, సోయం గంగులు ఇలా ఎంతోమంది ఆదివాసి గిరిజన వీరులు ఆదివాసీ మనుగడ కోసం స్వయం ప్రతిపత్తి కోసం తమ హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేశారని, వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని నేటి ఆదివాసి సమాజ మనుగడ కోసం రాజీలేని పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే హరించిపోతున్న ఆదివాసి హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఆదివాసీల అస్తిత్వం కోసం జరిగే పోరాటంలో మహిళా శక్తి ముందు వరుసలో నిలబడాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీలలో చొరబడ్డ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఉద్యమాన్ని ఉవ్వెత్తుగా కొనసాగించాలని, మహిళా లోకానికి పిలుపునిచ్చారు. చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న పోరాటంలో ఎన్నో ఆటంకాలను అడ్డంకులను కల్పిస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని ధోరణితో, శాంతియుతంగా జరుగుతున్న పోరాటమును వక్రీకరించి హింసాత్మక ఘటనలు చోటు చేసుకునే విధంగా అనేక ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ విషయాలను ఆదివాసీ సమాజం గమనించి శాంతియుతంగా రాజీలేని పోరాటం చేసి ఆదివాసి హక్కులను, ఆదివాసి అస్థిత్వాన్ని, ఆదివాసి మనుగడను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు చావో రేవో ముందుకే సాగాలని, ఈ ఉద్యమంలో ఆదివాసీల్లోని అన్ని రకాల వర్గాలు ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగించాలని విజయం సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఆదివాసి మహిళ నాయకురాళ్ళు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



లోకల్ గైడ్ తెలంగాణ

సోమవారం -03- నవంబర్,- 2025

## 228వ నేత్రదానం మరణానంతర

## నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు కార్నియల్

# అంధులకు కంటి చూపు ప్రదానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఉమ్మడి నల్గొండ జిల్లాలో డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ కోర్టులో చిన్న ఉద్యోగి గా చేరి, వివిధ హెూదాలో సూపర్ఇండెంటెడ్ పోస్ట్ వరకు ఎదిగిన మేతరి శ్రీహరి నిన్న శనివారం స్వర్గస్తులు కావడం జరిగినది. ఎల్ వి సేవా సంస్థ స్థాపకులు లయన్ ఎల్ వి కుమార్ ద్వారా ఈ విషయం తెలిసిన వెంటనే వీరి కుటుంబ సభ్యులు ఆయన భార్య యాదమ్మ, కుమారుడు శ్రీసాయి, బావమరుదులు యాదగిరి, కిషన్, పరమేశ్, శ్రీనివాస్ మరియు బంధుమిత్రులు అభిలాష్, నవీన్, శ్రీకాంత్ తదితరులను సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యతను వివరించగా వీరి అంగీకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి, మేనేజర్ డాక్టర్ పుల్లారావు ఆధ్వర్యంలో టెక్నీషియన్ బచ్చలకూర జాని చే నేత్రదానం ద్వారా కార్నియా అను కంటిపొర లను సేకరించడం జరిగినది.ప్రతి ఒక్క నేత్రదానం ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదిస్తుందని, మనదేశంలో లక్షలాదిమంది కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహెూన్నతమైన అవకాశం మనకు ఉన్నదని అందుకే లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ఐ డొనేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్గొండ సభ్యులు కూడా తమకు సహకరిస్తున్నారని చైర్మన్ కేవీ ప్రసాద్ తెలిపారు. మరణం ఎంతో బాధాకరమైనదని, ఆ కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపుతుందని, అయినా కూడా తమ అడిగిన వెంటనే నేత్రదానానికి ముందుకు వస్తున్న కుటుంబ సభ్యుల మనో ధైర్యానికి వారి త్యాగ నిరతికి మా ధన్యవాదాలు అని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. నేత్రదానంపై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ వద్ద సంప్రదించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయకుమార్, డాక్టర్ ప్రసూష, డాక్టర్ నితీషా, సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ, కోట సరిత తెలుపుతూ, సహకరించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.




## 20 27 జనగణన

## ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



(లోకల్ గైడ్)జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027- జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి.ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారుతహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు




## గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్

## ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





( లోకల్ గైడ్ షాద్ నగర్ )జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కొరకు వెంగల్ రావు నగర్ డివిజన్లో 76,77,78,79,91 పోలింగ్ బూత్ లలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు జోరుగా వర్షం కురుస్తున్న ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లంకల దీపక్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపించి అసెంబ్లీ కి పంపాలని ఓటర్లను కోరడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి జూబ్లీహిల్స్ ప్రజలను ఓట్లు అడగాలని అన్నారు.ఈ కార్యక్రమలో వెంగల్ రావు నగర్ నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## పాత్రికేయులకు తప్ప

## ప్రతి ఒక్కరికి అండగా ఉండేందుకు

# ప్రయత్నిస్తున్న "ప్రభుత్వాలు".

ప్రజా సమస్యల వెలికితీతలో ప్రజలకు, పాలకులు, అధికారులకు వారదులుగా ఉన్న పాత్రికేయులు.కనీస వేతనాలు కల్పించని యాజమాన్యాలు. పాత్రికేయుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులు. ప్రెస్ క్లబ్ కార్యవర సభ్యుడు ఖాసిం వల్లి.

ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా పాత్రికేయులకు తప్ప ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తాయని మరో మారు రుజువైందని చింతపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు షేక్ ఖాసిం వల్లి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొన్ని యాజమాన్యాలు మినహా మిగిలిన యాజమాన్యాల నుండి ఎటువంటి కనీస గౌరవ వేతనం కూడా లేకుండా ప్రజా సమస్యల వెలికితీత, పరిష్కారానికై అనునిత్యం పనిచేస్తున్న పాత్రికేయులను ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో పాత్రికేయులకు అండగా ఉంటామని ప్రకటనలు గుప్పించడం మినహా పాత్రికేయులకు చేసిన మేలేమీ లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ వైయస్సార్సీపి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో ప్రకటించి శత శాతం హామీలు నెరవేర్చామని ప్రకటనలు గుప్పించింది తప్ప పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. గడచిన పాతికేళ్ళుగా తాను పాత్రికేయ వృత్తిలో ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు ప్రతిసారి అధికారం కోసం పాత్రికేయులను వాడుకోవడం, అధికారంలోకి వచ్చాక పాత్రికేయుల సంక్షేమం కోసం చేసిన హామీలను విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం అటు యాజమాన్యాలు, ఇటు పాలకులు, సంబంధిత యూనియన్లు పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడంతో ఇప్పటివరకు ఎంతోమంది పాత్రికేయులు చిన్న వయసులోనే కాలం చేసిన సందర్భాలు లేకపోలేదన్నారు. ఆ విధంగా మరణించిన పాత్రికేయుల కుటుంబాలను వారు సేవలందించిన పత్రికల యజమానులు గానీ, చానల్ల యజమానులు గాని కనీసం పరామర్శించిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై అటు పాలకులు అధికారులకు, ఇటు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న పాత్రికేయులు కనీస వేతన సదుపాయానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. యాజమాన్యాలు ఇచ్చే టార్గెట్లు పూర్తి చేయలేక, నమ్ముకున్న వృత్తిని మానుకుని వేరే వృత్తిని చేపట్టలేక సతమతమవుతున్న పాత్రికేయులు కనీసం వృద్ధులు, వికలాంగులు, వితంతువుల మాదిరిగా నైనా కనీసం నాలుగు వేల రూపాయల గౌరవ వేతనానికి కూడా నోచుకోకపోవడం వల్ల ఇంట్లో ఈగల మోత, బయట పల్లకి మోత అనే చందంగా తయారై ఆర్థిక ఇబ్బందులతో, అనారోగ్యాల బారిన పడి చింతపల్లి ప్రెస్ క్లబ్ నుంచి కొన్నేళ్లలోనే, చిన్న వయసులోనే ఆరుగురు పాత్రికేయులు మృతి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కూటమి ప్రభుత్వం, ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో వాలాలు నష్టపోతున్నారని తలచి వారికి అండగా ఉన్నామంటూ 15 వేల రూపాయలు చొప్పున అందిస్తూ వారి మెప్పు పొందే ప్రయత్నం చేసిందన్నారు. పాలకులు, అధికారులే గాక ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాలు నిర్వహించినా ఆ కార్యక్రమాలను, ప్రజా సమస్యలను వెలికి తీసే పాత్రికేయులను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు

## ఈ నెల 15న బిర్సా

## ముండా జయంతి ఘనంగా నిర్వహిస్తాము.

కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను అదుకోవాలి.

గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్.

బిర్సా ముండా జయంతి ఈనెల 15వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతుంది. దానిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గిరిజన పాఠశాల, కళాశాలల్లో15 రోజులపాటు జన్ జాతీయ గౌరవ్ దివస్ అనే నామకరణంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తుందని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ ఆదివారం అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జాతీయ గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా లాంటి మహెూన్నతమైన వ్యక్తి జయంతి ఉత్సవాలు ఈ విధంగా చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో, మౌలిక వసతులు లేక సరైన రోడ్లు లేక డోలి పద్ధతినే అవలంబిస్తున్నారని, అటువంటి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. ఆర్థికంగా గిరిజనులను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ 5 లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయాలన్నారు. ఆ దిశగా చేస్తేనే సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందినట్లు అవుతుందన్నారు. ఈనెల 15వ తేదీన గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహిస్తామన్నారు.

## 6 నుంచి నుంచి సమ్మె సిద్ధం

## సిఐటియు జిల్లా అధ్యక్షులుజిల్లా

## అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్.

-సమ్మె నోటీస్ ఇచ్చి 20 రోజు ఆరో తారీకు నుంచి సమ్మె సిద్ధం కావాలనిలైనా స్పందించరా, 6 నుంచి నుంచి సమ్మె సిద్ధం కావాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులుజిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ పేర్కొన్నారు, చింతపల్లి మండలం, కొత్తపాలెం పంచాయతీ, ఏపీ ఎఫ్డిసి కిన్నెర్ల కాఫీ తోటలో పనిచేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి మాట్లాడారు, ప్రస్తుతం కరువు భచ్చం వీడియో పాయింట్లు అనుగుణంగా కార్మికులకి పండ్లు రోజు కూలి పెరిగినప్పటికీ ఏపీ ఎఫ్డిసి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా యాజమాన్యం పెంపుదల చేయలేదని దాని ఫలితంగా కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని మండిపడ్డారు, ఏపీ ఎఫ్డిసి యాజమాన్యానికి కార్మికుల సమస్యల పైన సమ్మె నోటీస్ ఇచ్చి 20 రోజులు కావస్తున్న కనీసం స్పందన లేదని మండిపడ్డారు, ఏపీ ఎఫ్డిసి కాఫీ తోటలు అంతరించిపోతున్న కనీసం యాజమాన్యం తోటల సంరక్షణ కోసం పట్టించుకోకపోవడం చూస్తుంటే యాజమాన్యం కాఫీ తోటల మీద శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుందని మండిపడ్డారు, కాఫీ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో హెల్పర్ బాలకృష్ణ కాఫీ కార్మికులు రాములమ్మ లక్ష్మి సుబ్బమ్మ రోహిణి రామారావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల వల్ల

## కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర

సీజనల్ వ్యాధుల వల్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి సీజనల్ వ్యాధుల విష జ్వరాల బారిన పడ్డ కార్మికులను పరామర్శించిన సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణంలో పెరగడం వీటివల్ల రోజువారి కూలీలు వ్యవసాయ పారిశుద్ధ్య కార్మికులు గుజిరి లో పనిచేసే కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అపరిశుభ్రమైనటువంటి ఏరియాలో పనిచేయడం వల్ల ఇలాంటి విష జ్వరాల వల్ల దోమకాటుకు గురవడం జరుగుతుందని పత్తికొండ ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కూడా అందిస్తున్నారని వెంటనే ఎలాంటి జ్వరం వచ్చిన ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి అన్ని పరీక్షలు చేయించుకుని వాటికి తగ్గ వైద్యం తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ఆయన తెలిపారు. అలాగే వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి గుల్కోస్ లాంటివి వారికి అందజేయాలని తెలియజేశారు.

## కావూరు గ్రామంలో మెగా వైద్య శిబిరం.

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడెమణి ఆధ్వర్యంలో కావూరు గ్రామంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు.పేదవారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఏ ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ శిబిరం ద్వారా అన్ని రకాల వ్యాధులపై చికిత్స, మందులు ఉచితంగా అందించారు.కావూరు మరియు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. ప్రజల సేవే తమ ధ్యేయమని, పేదల ఆరోగ్య రక్షణకే ఈ క్యాంప్ పెట్టామని టిడిపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కొమరలంపాడు చైర్మన్ కోడె హనుమంతు రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విశేష కృషి అందించిన చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు, రూరల్ మండల అధ్యక్షులు జవాజి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరంపై సంతోషం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని పేర్కొన్నారు.

## : వైసీపీలో గుర్తింపు లేక జనసేనలో చేరిక

-చింతపల్లి మండలం బలపం పంచాయితీలోగత వైసీపీ ప్రభుత్వం గెలుపు కోసం పంచాయతీ పరిధిలో విద్య వైద్య ఉపాధి అవకాశాలు రోడ్లు అందని మారుమూల గ్రామాల్లో వైసీపీ పార్టీ నిర్మాణం బలోపేతం కోసం అహర్నిశలతో ఎంతో కష్టపడి పని చేసిన గుర్తింపు లేకపోవడంతో మా మనసు కలిచివేస్తే ఆత్మాభిమానం చంపుకోలేక నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో వార్డ్ సభ్యులతో వివిధ గ్రామాల గ్రామ పెద్దలతో కలిసి జనసేన పార్టీ మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్ చేతుల

## చేబ్రోలు గ్రామంలో పేదలకు

## భోజనం మరియు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం

పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామం సాయిబాబా మందిరం నందు 2011లో కార్తీక మాసంలో క్షీరాబ్ది ద్వాదశి రోజున పేదలకు అన్నసంతర్పణ మరియు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించి గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో క్షీరాబ్ది ద్వాదశి రోజున 600 మంది పేదలకు అన్న సమారాధన మరియు 600 మందికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేబ్రోలు గ్రామానికి చెందిన ఓదూరి నాగేశ్వరరావు వీరలక్ష్మి దంపతుల మరియు వారి కుమారులు నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం ఆదివారం క్షీరాబ్ది ద్వాదశి అన్న సమరాధన కార్యక్రమానికి మరియు దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మరెడ్డి శ్రీనివాసరావు మరియు చేబ్రోలు గ్రామానికి చెందిన జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరై పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పేదలకు చాలా మంచి కార్యక్రమాన్ని చేస్తున్న ఓదూరి నాగేశ్వరరావు వీరలక్ష్మి దంపతులను వారి కుమారులను జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు జనసేన నాయకులు గ్రామ ప్రజలు అభినందించారు.పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటున్నాం అని ఓదూరి నాగేశ్వరరావు వీరలక్ష్మి దంపతులు వారి కుమారులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నక్క తాతీలు,చల్ల చిన్నబాబు, ఓరుగంటి పెద్ద, చల్ల కామేష్, చల్ల కన్నయ్య, ఓదూరి వెంకటరమణ ఎర్రంశెట్టి అప్పాజీ,బండారు కుమారు జయకృష్ణ, రాయి దొరబాబు, వెంకటరమణ, చిన్ని,శ్రీనివాస్, డి.సురేష్, ఎస్.నూకరాజు, ఓ.సూరిబాబు, జి.గోపి, ఎ.దొరబాబు,జి.త్రిమ్ముల జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం

## నూతనంగా ఆవిర్భవం సంఘ శ్రేయస్సు కోసం

## కష్టపడుదాం కలిసికట్టుగా సాధించి చూపిద్దాం

)పిఠాపురం పట్టణానికి చెందిన రౌతులపూడి మండలం శృంగవరం గ్రామంలో ఓం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతనంగా ఆవిర్భవ నిర్వహిం చారు.రౌతులపూడి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ గోడి కృష్ణ అధ్యక్షతన ఈ కార్యవర్గ సమావేశం రౌతులపూడి మండల కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం కూడా చాలా ఆనందదాయకంగా ఉంది అని అన్నారు.కాకినాడ జిల్లా శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ పెంటపాటి వీరబాబు సమక్షంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వెదురుపర్తి గాయత్రీ అప్పాజీ సమక్షంలోవిశ్వబ్రాహ్మణ సభ్యులు సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందదాయకమని,అలాగే నూతన కార్యవర్గానికి సాలువాలతో చిరు సత్కారం చేయడం జరిగింది.శృంగవరం ఓం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ కోలంటి అప్పలాచార్యులుఉపాధ్యాక్షులు బ్రహ్మశ్రీ లక్కోజు శ్రీనివాస్, పెద్దలు కార్యవర్గ సభ్యులు అనేకమంది విశ్వబ్రాహ్మణ సభ్యుల మధ్య ఈ కార్యక్రమం జరగడం చాలా గర్వకారణం అని అన్నారు.ఇలా ప్రతి మండలంలోని కూడా ప్రమాణస్వీకారం కూడా జరగడం జరిపించడం కూడా జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ క్లినిక్ ఆస్పత్రిని ప్రారంభించిన కౌన్సిలర్లు

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీలో ఇండియన్ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్లు జకీర్, జిమ్ దాము ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రైవేట్ ఆస్పత్రులది కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు. ఇండియన్ క్లినిక్ ఆసుపత్రి ప్రారంభం కుప్పం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. యువ వైద్యులు ప్రజల ఆరోగ్య సేవల కోసం ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రజియా సుల్తానా, స్థానిక నాయకులు గని, అల్లా బగష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

## - ఏపీ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ హరిప్రసాద్

కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పం, గుడిపల్లి మండలాల పరిధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కుప్పం మండలం వేపూరు మిట్టపల్లి, గుడిపల్లి మండలం గుండ్ల సాగరం, యామి గాని పల్లి, కనుమలపల్లి గ్రామాల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి శ్రేణులు కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పయనంలో పరిగెడుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సీఎం చంద్రబాబు భారీ మెజారిటీ రావాలంటే కూటమి పార్టీలు బలపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన సమయంలో కొత్తగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి 2029 లోను ఆశీర్వదించాలన్నారు.

## పెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ టాప్

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో చిత్తూరు జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ అగ్రస్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 5362 పెన్షన్లకు గాను మొదటి రోజు 98 శాతం పెన్షన్లను పంపిణీ చేశామన్నారు. సకాలంలో పెన్షన్లు పంపిణీ చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేసిన మున్సిపల్ కమిషనర్.

## త్రాగునీటి సమస్య కోసం

## ఒంటి తాడి గ్రామస్తులు నిరసన

కాజులూరు మండలం,ఒంటి తాడి గ్రామస్తుల మంచినీటి( త్రాగు నీరు )సమస్యను వెంటనే పరిష్కరించాలిఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వర రావు డిమాండ్ఈరోజు కాజులూరు మండలం శివారు ఒంటి తాటి గ్రామస్తులు పరిశుభ్రమైన త్రాగునీరును తక్షణం అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో రాస్తారోకో చేసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఈశ్వర రావు ప్రజలు చెప్పిన బాధలను మీడియాకు తెలియజేసినారు .ఆయన మాట్లాడుతూ ఒంటి తాడి గ్రామస్తులు చాలా కాలము నుండి తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ,ప్రస్తుతం 10 రోజులకు ఒకసారి మంచినీరు పంపుతున్నారని, కానీ ఆ నీరు త్రాగడానికి పనికి రావడం లేదని, ఆ వచ్చిన నీరు కూడా రెండు బిందువుల కన్నా ఎక్కువ రావడం లేదని, అన్నారు .ప్రజలు మంచినీటి కొరతతో ఇన్ని ఇబ్బందులు పడుతున్న ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు .అంతేకాకుండా గౌరవ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ గారు ఈ గ్రామం పై దృష్టి పెడితేనే కానీ సమస్య పరిష్కారం కాదని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఓట్లు కావాలన్నప్పుడు నాయకులందరూ దండాలు పెట్టి వేయించుకుంటున్నారని ,కానీ తరువాత ప్రజలు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడు లేకుండా అయిపోతుందని మహిళలు వాపోయారు . ఇప్పుడైనా ఇప్పటికైనా మంత్రిగారు ఉన్నతాధికారులు స్పందించి మాకు త్రాగునీరు వచ్చేలా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దున్న ఆదినారాయణ ,దండంగి సమర్పణ రావు, పువ్వల భైరవమూర్తి, దండంగి సత్యనారాయణ, బిల్లా అనంత, దండంగి సుగుణ ,మల్లాడి కుమారి ,పొన్నాడ వీరబాబు, కొల్లు లావు కుమారి ,తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో పింఛన్

## పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి

అనంతపురం పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపూల మండలం పెద్దవారి పల్లి గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉమ్మడి అనంతపూర్ జిల్లా జనసేన వీర మహిళ జాయింట్ సెక్రెటరీ అనురాధ స్వాగతం పలకడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కోసం ఎంతో శ్రమించి ప్రతినెల రాష్ట్రంలో ఒక నియోజకవర్గాన్ని ఎంచుకొని ప్రజలకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నదని అనురాధ తెలియజేయడం జరిగింది, ఈ విధంగా పేదల కోసం అనునిత్యం శ్రమించే చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు, ప్రభుత్వం పైన ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ముఖ్యమంత్రి కి అనురాధ తెలియజేశారు, ప్రభుత్వానికి ప్రజల తరపునుంచి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని

## రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం నాడు కోసిగి ఎస్సై పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని

## హత్యా రాజకీయాలను ఖండించండి....
## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు....




సత్తుపల్లి ఆర్సి హత్య రాజకీయాలు తో ప్రజా ఉద్యమాలను ఆపలేరు అని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. వారి మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనేక ప్రజా ఉద్యమాలకు రైతాంగ ఉద్యమాలకునాయకత్వం వహించిన సామినేని రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా చంపారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా,పార్టీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బాధ్యతలునిర్వహించారు. పాతర్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గా రెండు సార్లు ప్రజాప్రతినిధిగా పనిచేశారు. గ్రామంలో రాజకీయంగా సిపిఎం ను ఎదుర్కోలేని, కాంగ్రెస్ గుండాలు కిరాయి గుండాలు తో చంపించారు. మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ,సౌమ్యుడు ప్రజలలో కలిసి పోయే మనిషిగా పేరు ఉంది. అనేక ఉద్యమాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్వహించినసందర్భంలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమోదుల కృష్ణయ్య, తడికమళ్ళ చిరంజీవి, దూప్ సింగ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చెమట విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ పార్టీ కార్యాలయంపై దాడిని
## తీవ్రంగా ఖండించిన మాజీ శాసనసభ్యులు మెచ్చా....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో ఉన్న బిఆరెస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆరెస్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగాఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు పార్టీ కార్యాలయంపై దాడి చేశారని.ప్రశాంతంగా ఉన్న జిల్లాను భ్రష్టు పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని.రాష్ట్రంలో అరాచక పరిపాలన నడుస్తుందని.గత 10సం.లో ఎప్పుడు ఇలాంటినీచమైన పరిస్థితులు చూడలేదని కానీ కాంగ్రెస్ గద్దెనెక్కిన 2 సంవత్సరాలులోపు లోనే రాష్ట్రం మొత్తం రౌడీ రాజ్యం నడుపుతుందని.సామాన్య ప్రజలు సైతం భయపడే పరిస్థితి నెలకొందని.దాడి జరిగే సమయంలో బిఆరెస్ నాయకులు లేదా కార్యకర్తలు ఉండి ఉంటే వారిని హత్య చేసేవారని.ఈ దాడికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారినీ అరెస్ట్ చేసి కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేస్తూ.ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సిసి రోడ్డు పరిశీలించిన
## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో అభివృద్ధి పనుల వేగం పుంజుకుంది. బేగరా బస్తీవాసుల సుదీర్ఘ విన్నపం మేరకు మంజూరైన రూ. 47 లక్షల అంచనా వ్యయంతో నల్లపోచమ్మ గుడి నుండి మహంకాళి గుడి వరకు నిర్మిస్తున్న నూతన సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం పరిశీలించారు.?బేగరా బస్తీ వాసులతో కలిసి ఆయన రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను, పురోగతిని సమీక్షించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు, పనుల కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా బస్తీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఇక్కడ రోడ్డు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగనున్నాయని వారు సంతోషం వ్యక్తం చేశారు.?అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో "ప్రజాపాలన" పారదర్శకంగా సాగుతోందని, దీని ద్వారానే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ది ప్రజలకు సకాలంలో చేరుతుందని తెలిపారు.స్థానిక నియోజకవర్గ ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కృషి వల్లే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని, ప్రజలు దీన్ని గమనించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, ఆర్. బాలరాజ్, యాంసాగర్, విద్యాసాగర్, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, వెంకట్ స్వామి, జి.వి రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళి గౌడ్, దర్శన్ రెడ్డి, రఘు సాగర్, రఘు గౌడ్ తో పాటు బస్తివాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఆదివాసి మహిళ
## సాధికారత అభివృద్ధి సదస్సు




అశ్వరావుపేటగొండ్ రాణి దుర్గామాత 501వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివాసి మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసి 9 తెగల మహిళా సాధికారత అభివృద్ధి సదస్సు ఘనంగా జరిగింది.పెద్ద ఎత్తున ఆదివాసీ మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో, మట్టి బిందెలు, గిరిజన చిహ్నాలతో రింగ్ సెంటర్ వద్దకు తరలివచ్చారు. అనంతరం డోలు వాద్యాలు, కొమ్ము నృత్యాలతో, చేతుల్లో జెండాలు, త్రివర్ణ రేఖలతో అలరారుతూ భారీ ర్యాలీగా సోయం గంగులు ప్రాంగణం వైపు కదిలారు. ఈ సందర్భంగా మారుమ్రోగిన గిరిజన గీతాలు, నృత్యాలు, నినాదాలు మొత్తం పట్టణానికే ఒక పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి.ప్రాంగణానికి చేరుకున్న అనంతరం ఆదివాసీ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొందరు మహిళలు మట్టిబొమ్మలతో, కొబ్బరికాయలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సదస్సు ప్రారంభానికి ముందు గిరిజన పెద్దలు సాంప్రదాయంగా నైవేద్యం సమర్పించి దీపప్రజ్వలన చేశారు.సదస్సులో మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసి మహిళా చైతన్య శక్తి ప్రతినిధులు మహిళల ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ పథకాలను అందరికీ చేరేలా చేయడం



ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆదివాసీ తెగల మహిళలు సామాజికంగా మరింత ముందుకు రావాలంటే ఐక్యతా భావం అవసరమని తెలిపారు. గిరిజన సమాజ అభివృద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యం అని ప్రసంగకులు అభిప్రాయపడ్డారు. దుర్గామాత రాణి గౌరవార్థం నిర్వహిస్తున్న ఈ వేడుకలు మన సంస్కృతికి ప్రతిబింబమని వారు గుర్తుచేశారు.సదస్సులో గిరిజన బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ సంప్రదాయ భాషల్లో దుర్గామాత వీరగాథలను నాట్యరూపంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు ఆదివాసీ మహిళల ఏకతా, సాంస్కృతిక వైభవం, సాధికారత సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి గిరిజన నాయకులు ఆదివాసీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన వంగవీటి రాధా...

### ప్రత్యేక అతిథులుగా
### పాల్గొన్నఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే....



సత్తుపల్లి పట్టణంలో స్థానిక మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని ఆయన కుమారుడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా విశిష్ట అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ఆదివారం రోజు ఆవిష్కరించారు.సత్తుపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.జోహార్ వంగవీటి మోహన రంగా జోహార్ బెజవాడ బెబ్బులి నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీల ప్రత్యర్థులుగా పోటీపడి నువ్వా నేనా అనే స్థాయిలో జరిగిన ఎన్నికల్లో తలపడిన నేతలు పాల్గొని అందరినీ ఒకింత ఆశ్చర్యానికి గురి చేశారు.సత్తుపల్లి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లు ప్రత్యేక అతిథులుగా హాజరైన అరుదైన సంఘటనకు వంగవీటి మోహన



రంగా విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఒక మంచి వేదికగా మారింది.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా జరిగిన ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన రంగా విగ్రహ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా, మాజీ ఎమ్మెల్యే సండ్ర హాజరై సత్తుపల్లి నియోజకవర్గం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కానీ ఎలాంటి రాజకీయ విద్వేషాలకు కానీ పగలు ప్రతీకారాలకు కానీ తావులేని ప్రశాంతమైన చైతన్యవంతమైన నియోజకవర్గం అని క్రమశిక్షణకు మారుపేరు అని నిరూపించారు.ఈ సందర్భంగా వంగవీటి రాధా మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా మరణించి మూడు దశాబ్దాలు దాటినా కులమతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని ఆయన పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారు అని అదే స్ఫూర్తితో ఆయన చూపిన బాటలో మనమంతా నడవడమే మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ బెజవాడ బొబ్బిలి వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని, ఆయన పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో మాలాంటి వాళ్ళం పనిచేస్తున్నాం అని ఆయన చూపిన బాటలో నడవడానికి మనమంతా కృషి చేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నాయకులు ఎందరో పుడతారు కానీ కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అటువంటి అరుదైన నాయకుల్లో స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఒకరని అన్నారు.అనంతరం సత్తుపల్లి రాణి సెలబ్రేషన్స్ లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేతలు జిల్లా నేతలు సభ్యులు వంగవీటి మోహన రంగా విగ్రహ కమిటీ సభ్యులు వియంఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్ లు..



అశ్వరావుపేట :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తగలబెట్టిన ఘటనతో అప్రమత్తమైన పోలీసులు స్థానిక బి ఆర్ ఎస్ నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. శాంతిభద్రతల




దృష్ట్యా మణుగూరు వెళ్లడానికి అనుమతించడంలేదని పోలీసులు అన్నారు.పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీని దుయ్యబడుతూ నిరసన చేపట్టారు. బిఆర్ఎస్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన ఆ పార్టీ నేతలు దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో కచ్చితంగా చెబుతామన్నారు. అక్రమ కేసులు పెట్టడం లేదా పార్టీ కార్యాలయం పై దాడులు చేయటం వంటివి పిరికిపంద చర్యలని వాటికి భయపడేది లేదని,ఇప్పటికైనాతీరు మార్చుకోకుంటే పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి, టౌన్ ప్రసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, యూ.స్.స్ ప్రకాష్ రావు, తదితరుల పాల్గొన్నారు.

## కొప్పునూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం



చిన్నంబావి చిన్నంబావి మండలం పరిధిలోని కొప్పునూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో గ్రామంలోని ప్రధాన వీధులు, మురికివాడలు, సైడ్ కాలువలను శుభ్రపరిచారు. మురికినీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి శానిటేషన్ పనులు చేపట్టారు.గ్రామంలో దోమల పెరుగుదలతో పాటు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కార్యదర్శి తెలిపారు. పరిశుభ్రత పట్ల ప్రతి ఇంటి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ నిర్దేశించిన ప్రదేశాల్లో వేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్వచ్ఛదారులు, మహిళా సంఘ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పరిశుభ్రమైన వాతావరణం సృష్టించేందుకు ముందుకు రావాలని కార్యదర్శి పిలుపునిచ్చారు.

# "భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చింది"

'తెలంగాణ రాష్ట్రంలో సంఖ్యాపరంగా నెంబర్ వన్ నియోజకవర్గం సిర్పూర్ కి ఇప్పటికీ స్వాతంత్ర్యం రాలేదు'.

సంవత్సరానికి 365 రోజులు అయితే సిర్పూర్ నియోజకవర్గంలో 3365 సమస్యలు ఉన్నాయి.

'స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి సిర్పూర్ అభివృద్ధి ఎక్కడా"...?బి

గత అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న రాజకీయ నాయకులపై మండిపడుతున్న సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎంఎ సలీం.




ఆదిలాబాద్: కొమురంభీమ్ (అసిఫాబాద్) జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణానికి చెందిన సిర్పూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ సలీం ఆర్టిఐ ఎక్స్ మీడియా ముందు ప్రత్యక్షమై, ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటి స్థానంలో సిర్పూర్ నియోజకవర్గం సంఖ్యా పరంలో ఉండగా, స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన ఎన్నో రాజకీయ నాయకులు, ఎందరో పార్టీలు మారి, ఎందరో నాయకులు అధికారంలో వచ్చినా గాని, నియోజకవర్గం అభివృద్ధి కాలేదని ఎంఎ సలీం ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గంలో అతి భయంకరమైన రహదారి గంగాపూర్ కు వెళ్లే మార్గం ప్రాణహిత చేవెళ్ల గత ప్రభుత్వం ఉన్నప్పుడు కాలువలు తవ్వారు. దానిపైనుండి కనీసం ఎడ్ల బండి పోవడానికి కూడా కష్టకాలంలో ఉంది. దానికి కూడా కనీసం మరమ్మత్తులు కానీ, బ్రిడ్జి కానీ నిర్మించలేక పోయారని ఎంఎ సలీం వాపోయారు. ఇట్టి విషయాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సిర్పూర్ నియోజకవర్గంలో అధికారంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యే చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా కర్జెల్లి, కేతిని, దిందా, కోయపల్లి, గూడెం వెళ్లే రహదారిని అయితే అసలు రోడ్డు మార్గమే అనకుండా మారిపోయింది. దాన్ని కూడా అసలే పట్టించుకోవడం లేదన్నారు. అంతే కాకుండా బెజ్జూరు మండలంలో కృష్ణ పల్లి నుండి సుస్మీర్, సోమిని, మొగ వెల్లి, నాగపల్లి, కోయపల్లి, తలాయి, పాపన్నపేట్, తదితర గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం లేదు. అంతేకాకుండా పెంచికలపేట మండలంలోని అగర్గూడా, జిల్లెడ, నందిగాం, మొర్లిగూడా, కమ్మర్గాం, లోడ్పల్లి, కొండపల్లి, కర్జి, గిరవెల్లి, గేర్రే, చిన్న రాస్పల్లి, చౌక, లగ్గాం, కలవడా, అత్తిని, పిపిఆర్ కాలనీ, కొంచెవల్లి, ఇలాంటి మార్మూల ప్రాంతాలకు రహదారులు లేక, రవాణా సౌకర్యాలు అసలే లేక చాలా దారుణమైన పరిస్థితి నెలకొంటుందని ఆయన అన్నారు. ఈ స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని, హైదరాబాద్ కి పరిమితమైనారా..? లేక ప్రజల పట్ల అభివృద్ధిపై మొగ్గ చూపుతారా...? అని ఎంఎ సలీం కొనియాడారు. అంతే కాకుండా గత ఎమ్మెల్యే ఆధీనంలో ఎన్నో బ్రిడ్జిలు కట్టించారని, అప్పుడు బడ్జెట్ లేకపోవటంతో అంతలోనే సద్దుమణిగించారని, ఇప్పుడు బడ్జెట్ ఉంది, ఆ బ్రిడ్జిలకు సైడ్ వాల్స్ నిర్మించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరియు రోడ్లు లేని చోట రోడ్లు వేయాలని ఆయన అన్నారు. పెంచికలపేట్ నుండి దహేగాం మండలానికి వెళ్లే పెద్దవాగు బ్రిడ్జి పైన అసలు సైడ్ వాల్స్ లేవని, ప్రయాణికులకు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియదని, అట్లాగే బెజ్జూర్ మండలంలో కృష్ణపల్లి బ్రిడ్జికి కూడా సైడ్ వాల్స్ నిర్మించలేదని, అలాగే కుకుడా, బెజ్జూర్, సలుగుపల్లి టు సులుగుపల్లి, బారెగూడ టు సల్గుపల్లి, డబ్బా బ్రిడ్జి, అట్లాగే సిర్పూర్ నుండి కాగజ్నగర్ వెళ్లే మార్గంలో రైల్వే వంతెనకు కూడా ఎలాంటి సైడ్ వాల్స్ నిర్మించలేదని, వంతెన పై డాంబర్ కూడా వేయలేదని, ఇట్లాంటి చిన్న చిన్న జాగ్రత్తల వల్ల ప్రయాణికులకు చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాగజ్నగర్ నుండి ఈజ్ గాం వెళ్లే మార్గంలో రైల్వే వంతెనకు పైన డాంబర్ రోడ్డు కూడా లేదు అక్కడ అయితే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. సిర్పూర్ మండలాలానికి చెందిన మారుమూల ప్రాంతాలు ఇటికల పహాడ్, చీలపల్లి, మేడ్ పల్లి, వెంకటరావుపేట్ రోడ్ కు 3 కిలోమీటర్ల రహదారికి 300 గుంతలున్నాయి. టోంకిని వంతెనకు సైడ్ వాల్స్ నిర్మించి, పారిగాం వంతెన స్థితిలావస్థకు చేరడంతో నూతన వంతెన నిర్మిచాలన్నారు. డోర్పల్లి గ్రామంలో గల వంతెనను నూతనంగా నిర్మించి అక్కడ ప్రజలను ఆదుకోవాలని ఎంఎ సలీం అన్నారు. కాగజ్ నగర్ మండలంలోని అంకుసాపూర్, మాలిని, రేకులగూడ సారంగఊట్పల్లికి కూడ స్థానిక ఎమ్మెల్యే భద్యతలు తీసుకోని, ఈ పనులను చేయాలన్నారు. అవి స్థానిక ఎమ్మెల్యేలకు, గత ఎమ్మెల్యేలకు, రాజకీయ నాయకులు అందరూ గమనిస్తూనే ఉన్నారు. కానీ ఎవరూ పట్టించుకుంటలేరని ఎంఎ సలీం వాపోయారు. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తుందన్నారని మీడియాకు తెలియజేశారు. త్వరిత గమనంగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, తక్షణమే ఈ సమస్యలని పరిష్కారం చేయాలని సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎంఎ సలీం డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికలలో గెలుపొందగా ముందు మారుమూల ప్రాంతాలకు వెళ్ళి ఎన్నో హామీలు ఇచ్చారని, ఇప్పుడు ఎందుకు అమలు పరచలేక పోతున్నారని ఎమ్మెల్యేని సూటిగా అడిగారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత రాష్ట్రంలో 8 దిక్కులు మూలలుగా పనిచేసేలాగా బిజెపి ఎంపీలము, ఎమ్మెల్యేలము ఉన్నామని, ప్రపంచానికి దిక్కులు మూలలు 8 ఉంటాయి అవి ఎలా ఉంటాయో అలా పోరాడి పనులు చేస్తాము అని హామీలు కూడా ఇచ్చారు. అవి మర్చిపోయి ఎందుకు ప్రజల ముందుకు వెళ్లి వాళ్ళ సమస్యలు తెలుసుకుంటలేరని సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ సలీం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ మీడియాతో ఇట్టి విషయాన్ని వెల్లడించారు

## గాగిరెడ్డిపల్లెలో భారీ వర్షానికి తెగిపోయిన కట్టుకాలువ..

## వరద ప్రవాహానికి 25ఎకరాల్లో కొట్టుకుపోయిన వరి పంట..

కట్టతెగడంతో పొలంలో ఇసుక మేటలు..

అధికారులు సర్వే చేసి పరిహారం చేయాలని రైతుల విజ్ఞప్తి..

కూలిపోయిన మూడు వ్యవసాయ బావులు..




చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో గాగిరెడ్డిపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షం రైతులకు కన్నీరు మిగిల్చింది.గాగిరెడ్డిపల్లె సంగోజిపేట చెరువు మత్తడి ప్రవాహం ఊహించని విధంగా పెరగడంతో చెరువు కింద ఉన్న వరద ఉధృతికి కట్టు కాలువ మొత్తం తెగిపోయింది.ఒక్కసారిగా వరద ప్రవాహం పెరగడం మూలంగా 25ఎకరాల్లో భారీ నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుదగోని మధుసూదన్,బత్తిని రాజయ్య,మల్యాల శ్రీనివాస్ కు చెందిన వ్యవసాయ బావులు సైతం ఈ వరద ప్రవాహానికి కూలిపోవడంతో రైతులు



లబోదిబోమంటున్నారు.సుదగోని వీరస్వామి,మెరుగు వెంకటేశం,సుధగోని మధుసూదన్,మెరుగు అంజయ్య,మల్యాల శ్రీనివాస్,మల్యాల బిక్షపతి,బత్తిని స్వామి,గుడికందుల శ్రీనివాస్, మెరుగు సాంబయ్య,బత్తిని పరుశురాములు లకు చెందిన దాదాపు 25ఎకరాల్లో పంట వరదకొట్టుడుకు పూర్తిగా కొట్టుకపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలు కురిసి 5రోజులు గడిచిన అధికారులు ఎవరు తమను పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు.వరదకొట్టుడుకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లు కూడా రైతులు పేర్కొన్నారు.ప్రభుత్వం నష్టపరిహారంతోపాటు పొలంలోకి వచ్చిన ఇసుక మేటలను తొలగించేందుకు,కుడిపోయిన బావుల్లో పూటిక మట్టి తీసేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గతంలో ఇలాగే గొలుసుకట్టు కాలువ తెగిపోవడంతో లక్ష యాభై వేల రూపాయలు అప్పు చేసి మరి పోయించడం జరిగిందని రైతులు తెలిపారు.నష్టపోయిన తమ పంట చేన్లను అధికారులు పరిశీలించి పరిహారం అందజేయాలని రైతులు దీనంగా వేడుకుంటున్నారు.

## కొండకల్‌లో భక్తి మయంగా దేవాలయాల ప్రతిష్టా సన్నాహాలు

వేద మంత్రాలతో, భక్తి నృత్యాలతో ఉత్సాహంగా కార్యక్రమాలు



చేవెళ్ల నియోజకవర్గంశంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా శ్రీ మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ దేవాలయాలను గ్రామ కురుమ సమాజం శ్రద్ధగా, భక్తితో ప్రతిష్టాపన చేస్తున్నారు. ఆదివారం దేవతల విగ్రహాలకు వేదపండితుల సాన్నిధ్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో, మంగళ వాయిద్యాల నాదంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, దాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 200 మంది ఆడపడుచులు



కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దేవతలను సత్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. అత్యంత ఆకర్షణగా తిరుపతి విజయోత్సవాల్లో ప్రసిద్ధి చెందిన భక్తి గాయకుడు సతీష్ పంతులు తన ఆధ్యాత్మిక గీతాలతో, నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించారు. ఆయన భక్తి గానాలు అక్కడి వాతావరణాన్ని మరింత భక్తిరసమయం చేశాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, సామూహిక భోజనాన్ని నిర్వహించారు. సాయంత్రం చండి యాగం వేదపండితుల ఆధ్వర్యంలో సంప్రదాయంగా జరగగా, వేద మంత్రాలతో వాతావరణం మార్మోగిపోయింది. గ్రామ కురుమ సంఘ పెద్దలు మాట్లాడుతూ మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ దేవాలయాల నిర్మాణం మన గ్రామ గౌరవం. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ ప్రతిష్ట కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తోంది. నేడు జరిగే విగ్రహ పత్తిష్టాపన కార్యక్రమంలో అందరు పాల్గొనాలని తెలిపారు.

## బాలింతకు పురుడు పోసిన 108 సిబ్బంది



రామగిరి, పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బాలింత గోవిందుల మౌనిక (28)కు పురిటి నొప్పులు ప్రారంభం రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి, వారి ఇంట్లోనే డెలివరీ నిర్వహించారు. అ ఆడపడుచు పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి, బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లి లోని మాత శిశు ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని, సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## కార్తీక మాసంలో పూజలు, వన భోజనాలతో పుణ్యఫలం...

ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు..

బోనకల్ లో ఘనంగా కార్తీక వనమహోత్సవం..



కార్తీక మాసంలో పూజలు,వన భోజనాలతో పుణ్యఫలం దక్కుతుందని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కన గల మామిడి తోటలో ఆర్యవైశ్య వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి శ్రీ రామచంద్రరావు, చింతకాని మండలం ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు నాగుబండి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కులస్తులు అన్నిరంగాల్లో ఆర్థికంగా ఉన్నవారే అధికంగా ఉన్నారని, అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు.ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. అంతకుముందు వనంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతము చేసి ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లు ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఉసిరి చెట్టును నాటారు,ఈ సందర్భంగా చిన్నపిల్లలు,మహిళలు ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో గుర్రం పూర్ణయ్య,పల్లపోతుల గోపి,రంగా జనార్ధన్,చెన్నా సుధీర్,మిర్యాల రవి,తెల్లాకుల శ్రీనివాసరావు,కలవల బాబు,కొనతాలపల్లి నాగేశ్వరరావు,కటకం శ్రీనివాసరావు,బచ్చు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారికి ఆర్టిఐ దరఖాస్తు పెట్టి నెలలు గడిచిన సమాధానం లేదు.

**-విచ్చలవిడి ధరలతో రైతుల వద్ద నుండి అదిక వసూళ్లు చేస్తున్న ఫర్టిలైజర్స్ షాప్ ఓనర్స్.-కొమురంభీం జిల్లా వ్యాప్తంగా ఇదే తతంగం.**

**-ఫర్టిలైజర్ షాపులకు లైసెన్సు లేక ఎందరో మంది రైతులను మోసగిస్తున్న ఫెర్టిలైజర్స్ ఓనర్స్.-ఆర్టిఐ దరఖాస్తు దారులకు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు సమాధానం ఇవ్వకపోవడంతో నివ్వెరపోయిన దరఖాస్తు దారులు.**



కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా కౌటాల మండలంలోని తాటి నగర్ గ్రామానికి చెందిన గోలేటి నితీష్ మాట్లాడుతూ తన మిత్రులు కొంతమంది ఆ మండలంలోని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఎఈ అధికారికి ఆర్టిఐ దరఖాస్తు పెట్టి ఒక నెల గడిచిన కూడా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అని నితిన్ తన మిత్రుల సమస్యను చెప్పుకుంటున్నారు కౌటాల మండలంలోని ఉన్న అన్ని ఫెర్టిలైజర్ షాపులకు సంబంధించిన దుకాణానలకు లైసెన్స్ ఇచ్చిన తేదీ లైసెన్స్ నంబరు చెల్లుబాటు గడువుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుపగలరు లైసెన్స్ రద్దు అయిన ఫెర్టిలైజర్ షాపులు ఏమైనా ఉన్నాయా ఉంటే వాటికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని వాటికి సంబంధించిన జిరాక్స్ కాపీలను అందించగలరు లైసెన్స్ లను రెన్యువల్ కానీ ఫెర్టిలైజర్ దుకాణాల వివరాల జాబితాను ఇవ్వగలరు అదేవిధంగా ఫెర్టిలైజర్ షాపులు ఆక్రమంగా నడుస్తున్న దుకాణాలపై తీసుకున్న చర్యల వివరాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుపగలరు కౌటాల మండలంలోని ప్రతి ఒక్క ఫెర్టిలైజర్ షాపులలో దుకాణలలో తప్పనిసరి రిజిస్టర్ స్టాంపు బుక్స్ తనిఖీ చేసిన రికార్డుల వివరాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వగలరు కౌటాల మండలంలోని (2018) నుండి (2025) సంవత్సరాల వరకు అన్ని ఫెల్టిలైజర్ షాపులలో నకిలీ నాణ్యత లేని మందుల విక్రయాలపై ఇప్పటివరకు నమోదైన ఫిర్యాదులు ఎన్ని వాటిపై తీసుకున్న చర్యల కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుపగలరు అని ఇంకా కొన్ని అంశాలపై ఆర్టిఐ దరఖాస్తు కౌటాల మండలంలోని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ ఎఈ అధికారికి లేఖ ఇచ్చి ఒక నెల గడిచిన కూడా ఎలాంటి సమాచారం రాలేదు అని బాధపడుతున్న నితీష్ కౌటాల మండలంలోని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు ఇప్పటికైనా స్పందించి తన మిత్రుడు కోరిన పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నారు లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని సంబంధిత పై అధికారులకు కంప్లైంట్ పెడతాను అని హెచ్చరిస్తున్నారు ఆసిఫాబాద్ జిల్లా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు కూడా తీసుకోవాలని ఆ బాధితుడు తన బాధను తెలియజేశారు

## యూత్ కాంగ్రెస్ లక్కేపూర్ నూతన గ్రామకమిటీ ఎన్నిక



ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ ల సూచన మేరకు మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్షులుగా పండుగ సన్నీ, ఉపాధ్యక్షులుగా ఎండి ఫహీమ్, ప్రధాన కార్యదర్శిగా మారుగోని సాయి, కార్యదర్శిగా బడికెలా రాహుల్, కోశాధికారిగా ఎండి ఇమ్రాన్, అధికార ప్రతినిధిగా నాంపెల్లి అజయ్, ప్రచార కమిటీ కన్వీనర్ గా మంథని సందీప్, కార్యవర్గ సభ్యులుగా అరెల్లి శ్రీధర్, మెరుగు హరీష్, దూడపాక రవి, బూడిద సాయి, దాసరి లోకేష్, దూడపాక శ్రీకాంత్, బూడిద సుమంత్, బడికెలా అరుణ్, ఆకాష్, దూడపాక అరుణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ... పార్టీని భలోపేతం చేయడానికి ఉత్సాహంగా పనిచెయ్యాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇప్పటివరకు అక్కేపెల్లి, పుట్టపాక, దుబ్బాపల్లి, బెస్తపల్లి, చిల్లపల్లి, సిరిపురం, గద్దలపల్లి, లక్కేపూర్ యూత్ కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయడం జరిగిందని త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షులు కేక్కర్ల సందీప్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షులు మంథని రాకేష్, సీనియర్ నాయకులు కూర కోటేష్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు అరెళ్ల శ్రీధర్, ప్యాక్స్ డైక్టర్ కొత్త శ్రీనివాస్, మైనారిటీ మండల ఉపాధక్షులు ఎండి సల్మాన్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంథని కుమార్, ఎరుకల ఎల్లయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కూర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ కలెక్టర్ రవితేజకు ఘనంగా సన్మానం

అంబేద్కర్ యువజన సంఘం మక్తల్



అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో ఎంపికై, ప్రస్తుతం సూర్యాపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి,వారి అమ్మమ్మ గ్రామమైన మన మక్తల్ కు వచ్చిన సందర్భంగా కలెక్టర్ రవితేజ నీ,ఆయన ఈ స్థాయికి రావడానికి వెన్నుదన్నుగా నిలిచిన వారి అమ్మ అరుణమ్మ,తాతయ్య రామచంద్రప్ప రిటైర్డ్ ఏ ఎస్ డబ్ల్యూ మరియు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి అభిందలను తెల్పడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుండి కష్టపడి చదివి ఐఏఎస్ ఆధికారిగా ఎదిగిన రవితేజ నీ యువత స్పూర్తిగా తీసుకొవాలన్నారు.అదేవిధంగా నాయకులు మాట్లాడుతూ మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ కోరుకున్న ఆశయాల, ఆలోచనల మార్గంలో సమాజంలోనీ దళిత,బహుజన బలహీన పేద వర్గాల ప్రజల విద్య, సామాజిక ,ఆర్థిక అభ్యునతికి కృషి చేస్తూపేదల కలెక్టర్ గా ప్రసిద్ధి చెందిన ఎస్.ఆర్ శంకరన్ ల ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. డిప్యూటీ కలెక్టర్ రవితేజ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే తనకు స్పూర్తి అని,తప్పకుండా బడుగు బలహీన వర్గాల కృషికి పాటుపడతానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మక్తల్ అద్యక్షులు పృధ్విరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు గోలపల్లి నారాయణ, కోరి మారెప్ప, కెవిపిఎస్ నాయకులు బండారి నర్సప్ప, మల్లేపల్లి రవి,పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి,స్వేరో రవికుమార్,రవి అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవి కుమార్,కోశాధికారి త్రిమూర్తి,కార్యవర్గం ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి 10 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను జెండా ఊపి ప్రారంభించిన బి. గోపాలం



మక్తల్ నవంబర్ 1 నుండి 2 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ,రెడ్డి బావి గ్రామంలో గల జేబీ వెంచర్ లో ఈనెల 2న నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పిఈటి బి.గోపాలం 10 వ రాష్ట్రస్థాయి 10 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ మాస్ సైకిలింగ్ పోటీలను,( 14, 16 ,18 సంవత్సరాల లోపు బాల బాలికల, 23 సంవత్సరాలు లోపు మహిళల, పురుషుల) సైక్లింగ్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ పాష, ఇండియా కోచ్ డాక్టర్ మాక్స్వెల్, ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దత్తాత్రేయ, తెలంగాణ కోచ్ విజయభాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్, పాండు, కృష్ణ, సంజీవ్, మంచి భోజనం వసతి కల్పించిన జేబీ వెంచర్ ఇన్ఫ్రా గ్రూప్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ నీలకంఠం సురేందర్, కోటేశ్వరరావు, 28 జిల్లాల నుండి 450 మంది సైక్లింగ్ రైడర్స్ పాల్గొన్నారు.

## దుమ్ము ధూళితో రోడ్లు... వాటరింగ్ చేసిన జనసేన నేతలు...



అశ్వరావుపేట అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్న ప్రాంతంలో రోడ్లపై దుమ్ము ధూళి తో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కాంట్రాక్టర్ గాని అధికారులు కానీ పట్టించుకోక పోవడంతో స్థానిక జనసేన నేతలు వాటర్ ట్యాంకులతో నీళ్లు తెచ్చే రోడ్లు తడుపుతున్నారు. ఏడాదిన్నరగా నత్త నడకన నడుస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు మున్సిపాలిటీ వాసులకు రోజురోజుకీ తలనొప్పిగా మారాయి. కాంట్రాక్టర్ తన వెసలబాట్ల కోసం రోడ్లను అస్తవ్యస్తంగా తవ్వి పెట్టడంతో ప్రయాణికుల ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆరు నెలల క్రితం మంత్రి పొంగులేటి ఈ రోడ్లను చూసి అధికారులను మందలించారు. సెప్టెంబర్ 21వ తేదీన రాష్ట్ర రోడ్లు



భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ అశ్వారావుపేట వచ్చి రోడ్ల పనులపై తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ మాదిరిగా ఉన్న రోడ్లను చూసి అధికారులను, కాంట్రాక్టర్ ని మందలించారు. ఒక్కసారి ఎవ్వరైనా రోడ్డు ఎక్కితే ఇంటికి వెళ్లిన వెంటనే స్నానం చేస్తే గాని గుర్తు పట్టలేని విధంగా తయారవుతున్నారు. భారీ వాహనాలు తిరగడంతో దుమ్ము దూళి దారుణంగా లెగుస్తూ ఉండటంతో గ్రామస్థులు ,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. బీటి రోడ్లు పోసి తర్వాత డివైడర్ పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇక్కడున్న అధికారులు గాని కాంట్రాక్టర్ గాని పట్టించుకోలేదు. రోడ్లపై దుమ్ము దూళి ఎక్కువయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అశ్వారావుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులతో రోడ్లను తడుపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకుని త్వరితగతిన రోడ్ల పనులు పూర్తి చేయాలని, రోడ్డు పనులు పూర్తయ్యే వరకు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు దేగల రాము, ఇస్లావత్ వినోద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి...

రైతులకు న్యాయం చేకూర్చే విధంగా సర్వే నివేదికను త్వరగా కేంద్రానికి పంపాలి.. నష్టపోయిన పంటలను సర్వే చేయడంలో నిర్లక్ష్యం.. కొనుగోలు కేంద్రం సందర్శించిన సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి..




చిగురుమామిడి చిగురుమామిడి చిగురు మామిడియుద్ధ ప్రాతిపదికన కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాలని,ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చెప్పే మాటలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ సింగిల్ విండో చైర్మన్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను రాంగోపాల్ రెడ్డి సందర్శించి, రైతులతో మాట్లాడారు.భారీ వర్షాలకు సెంటర్ లో వరి ధాన్యం మొలకలు ఎత్తి రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.మరో తుఫాను వచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని సర్వే చేసి ఆదుకోవడంలో చేతులు దులుపుకునే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని,వెంటనే సర్వే చేసి అట్టి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తుందన్నారు. ఇప్పటికే రైతులకు చాలా నష్టం జరిగిందని మరోసారి నష్టం జరగకుండా ఉండాలంటే యుద్ధ ప్రాతిపదికన తడిసిన ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాలని రాంగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బరిగెల మోహన్, గూళ్ల రాజు,బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కూన పోచయ్య,రైతు సంఘం నాయకులు కాంతల శ్రీనివాస్ రెడ్డి,కూన ముత్తయ్య,బజారు రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి,అల్వాల శ్రీనివాస్ రెడ్డి,కూన భూమయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

# గాలి కాలుష్యంతో బ్రెయిన్ స్ట్రోక్



బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని గాలి కాలుష్యం పెంచుతున్నది. ఏటా లక్షల మంది ప్రాణాలను తీస్తున్నదని 2024 బయోమెడ్ సెంట్రల్ (బీఎంసీ) పబ్లిక్ హెల్త్ అధ్యయనం వెల్లడించింది. వాయు కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఇరవై లక్షల మంది స్ట్రోక్ బారిన పడుతున్నట్లు ఈ సర్వే తేల్చింది. భారతదేశంతో సహా తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో సంభవించే నాలుగు బ్రెయిన్ స్ట్రోక్ మరణాలలో.. ఒకటి గాలి కాలుష్యం వల్లేనని కనుగొన్నది. ముఖ్యంగా.. నగరాలు, పట్టణ ప్రాంత యువకులు ఎక్కువగా దీని బారిన పడుతున్నట్లు వెల్లడైంది. పీఎం 2.5 వంటి సూక్ష్మ కణాలు.. ఊపిరితిత్తుల రక్షణ వ్యవస్థను దాటుకొని రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తున్నాయట. రక్త నాళాల్లో అడ్డంకులు సృష్టించి.. బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయని అధ్యయనకారులు చెబుతున్నారు. మన దేశంలో మూడు దశాబ్దాలుగా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. గాలి కాలుష్యం వల్ల స్ట్రోక్ బారిన పడుతున్నవారిలో యువతే ఎక్కువగా ఉంటున్నదట. దాదాపు 20-30 శాతం స్ట్రోక్‌లు 50 ఏళ్లలోపు వారిలోనే సంభవిస్తున్నాయట. వీరిలో ప్రాణాలతో బయటపడిన వారిలో 50 శాతం మంది శాశ్వత వైకల్యాలతో మిగిలిపోతున్నారట. ఈ పరిస్థితిని తప్పించుకోవాలంటే.. ఆకస్మికంగా బలహీనమవ్వడం, మాటలు తడబడటం, ముఖం వాలిపోవడం, శరీరం సమతుల్యత కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. ఇక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ధూమపానం మానేయడం, చురుకైన జీవనశైలి, గాలి కాలుష్యానికి దూరంగా ఉండటం, ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు.

## 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు కచ్చితంగా రోజూ వీటిని తినాలి.. వృద్ధాప్యంలో ఎంతో మేలు జరుగుతుంది..!



సాధారణంగా యుక్త వయస్సులో ఉన్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకున్నా సరే వయస్సు మీద పడుతున్న కొద్దీ కచ్చితంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే శరీరంపై తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయి. అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. చిన్నతనంలో సహజంగానే చాలా మంది చిరుతిళ్లను ఎక్కువగా తింటారు. కాస్త వయస్సు పెరిగిన తరువాత ఆ తిండి తగ్గుతుంది. కానీ వయస్సు మీద పడుతున్న తరువాత కూడి చిరు తిండిని తినడం శ్రేయస్కరం కాదు. ముఖ్యంగా 40 ఏళ్లకు పైబడిన వారు తమ ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. ప్రధానంగా తినే ఆహారం విషయంలో అసలు నిర్లక్ష్యం చేయకూడదు. ఆహారం పట్ల అశ్రద్ధ చేస్తే డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక 40 ఏళ్లకు పైబడిన తరువాత జంక్ ఫుడ్‌కు పూర్తిగా స్వస్తి చెప్పి ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది.

### టమాటాలు, చిలగడదుంపలు..

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ తినాల్సిన ఆహారాల్లో టమాటాలు కూడా ఒకటి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది కెరోటినాయిడ్స్ జాబితాకు చెందుతుంది. దీని వల్లే టమాటాలు ఎరుపు రంగులో ఉంటాయి. టమాటాలను తినడం వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు గణనీయంగా తగ్గుతుంది. టమాటాలను రోజూ సూప్ లేదా జ్యూస్ రూపంలో తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. వయస్సు మీద పడుతున్న వారికి సహజంగానే కంటి చూపు మందగిస్తుంది. అలాగే బీపీ పెరుగుతుంది. ఈ సమస్యలు రాకుండా అడ్డుకోవాలంటే చిలగడదుంపలను తరచూ తినాలి. వీటిల్లో పొటాషియం, బీటా కెరోటిన్, ఫైటో కెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీ పెరగకుండా చూస్తాయి. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లను రక్షిస్తాయి.

### కోడిగుడ్లు, పుట్ట గొడుగులు..

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది. గుడ్డులోని పసుపు సొన తీసేసి కేవలం తెల్ల సొనను మాత్రమే తింటుండాలి. దీని వల్ల ప్రొటీన్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. వీటి వల్ల ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీర నిర్మాణానికి ప్రోటీన్లు దోహదం చేస్తాయి. ఎముకలకు బలాన్ని అందిస్తాయి. వీటి వల్ల కండరాల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. 40 ఏళ్లకు పైబడిన వారు వారంలో రెండు సార్లు పుట్ట గొడుగులను తింటుంటే మేలు జరుగుతుంది. వీటి వల్ల క్యాల్షియం, విటమిన్ డి సమృద్ధిగా లభిస్తాయి. అలాగే మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది.

### యాపిల్ పండ్లు, బాదంపప్పు..

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ ఒక యాపిల్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అలాగే జీర్ణ సంబంధిత సమస్యలు ఉండవు. అజీర్తి, గ్యాస్, మలబద్ధకం వంటివి తగ్గుతాయి. యాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వారు నిత్యం గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టి తింటుండాలి. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా 40 ఏళ్లకు పైబడిన స్త్రీలు, పురుషులు ఆయా ఆహారాలను రోజూ తింటుంటే వృద్ధాప్యంలో ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## కాలి మడమల నొప్పులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువ సమయం పాటు చేస్తే ఎవరికైనా సరే సహజంగానే ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. అయితే కొందరికి వీటితోపాటు కాలి మడమలు కూడా నొప్పిగా ఉంటాయి. కాలి మడమల నొప్పి వచ్చేందుకు ఇంకా అనేక కారణాలు ఉంటాయి. ఎక్కువ సేపు నిలబడి ఉన్నా, హై హీల్స్ ధరించే మహిళల్లో, శరీరంలో క్యాల్షియం లోపించడం, వ్యాయామం అసలు చేయకపోవడం, పోషకాల లోపం వంటి కారణాల వల్ల కూడా కాలి మడమల నొప్పులు వస్తుంటాయి. అయితే ఇవి సాధారణంగా వాటంతట అవే తగ్గిపోతాయి. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మరీ ఇబ్బందులకు గురి చేస్తుంది. ఒక పట్టాన తగ్గదు. అలాంటప్పుడు చాలా మంది పెయిన్ కిల్లర్స్ ఉపయోగిస్తారు. ఇవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచివి కావు. కిడ్నీలపై భారం పడేలా చేస్తాయి. కనుక సహజసిద్ధమైన చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. వీటి వల్ల కాలి మడమల నొప్పులతోపాటు ఒళ్లు నొప్పులను సైతం సులభంగా తగ్గించుకోవచ్చు.

### అల్లం నీళ్లు..

ఒక పాత్రలో తగినంత నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని వడకట్టి తాగాలి. దీని వల్ల మడమల నొప్పులు వెంటనే తగ్గుతాయి. ఆ నొప్పుల నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు అన్ని రకాల నొప్పులను తగ్గేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకుని బాగా నీటిని తాగాలి. తరువాత కాళ్లను 5 నిమిషాల పాటు వేడి నీటిలో ఉంచాలి. అనంతరం మరో 3 నిమిషాల పాటు చల్లని నీటిలో ఉంచాలి. ఇలా 3 సార్లు చేయాలి. దీంతో మడమల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ చిట్కా నొప్పులకు అద్భుతంగా పనిచేస్తుంది.

### లవంగం నూనె..

ఇక నొప్పులను తగ్గించడంలో లవంగ నూనె అద్భుతంగా పనిచేస్తుంది. మడమలపై లవంగనూనె బాగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల నొప్పుల నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది. మనకు లవంగం నూనె మార్కెట్‌లో లభిస్తుంది. లేదా ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్‌లపై కూడా దీన్ని కొనుగోలు చేయవచ్చు. అలాగే కాలి మడమలు, ఒళ్లు నొప్పులు ఉన్నవారు పలు ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కూడా ఈ నొప్పులను తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆలుగడ్డలు,కీరదోస, ఉసిరికాయలు, టమాటా, పచ్చి బొప్పాయి, క్యాబేజీ, కాలిఫ్లవర్ వంటి ఆహారాలు మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆహారాల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

### ఆవ గింజల పొడి..

కాలి మడమల నొప్పులు తగ్గాలంటే ఆవ గింజలు కూడా బాగానే పనిచేస్తాయి. కొన్ని ఆవ గింజలను తీసుకుని మెత్తని పొడిలా మార్చాలి. అనంతరం ఒక బకెట్‌లో వేడి నీటిని తీసుకుని అందులో ముందుగా సిద్ధం చేసిన ఆవ గింజల పొడి వేసి బాగా కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో కాళ్లను ఉంచాలి. కాళ్ల మడమలు బాగా మునిగేలా కాళ్లను బకెట్ లో పెట్టాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేస్తున్నా కూడా కాలి మడమల నొప్పులను తగ్గించుకోవచ్చు. అలాగే ఆవ గింజల పొడికి బదులుగా రాక్ సాల్ట్ ను కూడా ఉపయోగించవచ్చు. అర బకెట్ వేడి నీటిలో రాక్ సాల్ట్ వేసి కలిపి అనంతరం ఆ నీటిలో కాళ్లను ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్లను ఉంచి తీసేయాలి. దీని వల్ల కూడా నొప్పులు తగ్గిపోతాయి. అలాగే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు, తేనె కలిపి తాగుతున్నా కూడా ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అన్ని రకాల నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఇలా ఈ చిట్కాలను పాటిస్తుంటే కాలి మడమల నొప్పులను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు.

## రాత్రి పూట నిద్రించడానికి ముందు బాదంపప్పును తిని పాలను తాగండి.. ఎన్నో లాభాలు ఉంటాయి..!



ఆరోగ్యకరమైన పోషకాహారాల్లో బాదంపప్పులు ఎల్లప్పుడూ ముందుంటాయి. ఆరోగ్యకరమైన ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చే పేర్లలో బాదంపప్పు కూడా ఒకటి. బాదంపప్పు అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఈ పప్పును రోజూ తింటుంటే అనేక లాభాలను అందిస్తుంది. ఈ క్రమంలోనే బాదంపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే బాదంపప్పును రాత్రి పూట నిద్రకు ముందు తింటే ఎంతగానో మేలు జరుగుతుంది. ముఖ్యంగా 7 లేదా 8 బాదంపప్పులు రాత్రి పూట నిద్రకు ముందు తినాలి. అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### మానసిక ఆరోగ్యానికి..

రోజూ రాత్రి పూట బాదంపప్పును తిని పాలను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్ర లేమి తగ్గుతుంది. మానసిక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బాదంపప్పు తిని పాలను తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఆ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీని వల్ల నిద్రకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఉంటుంది.

### ఎముకల దృఢత్వానికి..

బాదంపప్పులను తిని పాలను తాగితే శరీరంలో మెలటోనిన్ శాతం పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే మరుసటి రోజు ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ రెండింటిలోనూ క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. కనుక ఈ రెండింటినీ రోజూ తీసుకుంటే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు నిర్మాణమవుతాయి. దంతాల నొప్పి తగ్గిపోతుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకుంటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. వీటి వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట నిద్రించడానికి కనీసం 30 నిమిషాల ముందు బాదంపప్పును తిని అనంతరం పాలను తాగాల్సి ఉంటుంది. పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలను తాగవచ్చు. గేద పాల కన్నా ఆవు పాలను ఇలా తాగుతుంటే ఇంకా ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా బాదంపప్పు, పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## చర్మ సమస్యలు పోవాలంటే...




వర్షాకాలంలో సహజంగానే అనారోగ్య సమస్యలు ఎక్కువ. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు చుట్టుముడుతుంటాయి. మరోవైపు చర్మ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. వర్షపు నీరు, ఉక్కపోత, చెమట కారణంగా చర్మంపై దద్దుర్లు, దురద ప్రధానంగా కన్పిస్తుంటుంది. అయితే కొన్ని వంటింటి చిట్కాలతో సులభంగానే ఈ సమస్యల్నించి గట్టెక్కవచ్చంటున్నారు చర్మ వైద్య నిపుణులు. స్నానానికి ముందు ఒక స్పూన్ బేకింగ్ సోడాలో నిమ్మరసం పిండుకుని మిశ్రమంగా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు మొత్తం శరీరానికి మర్దనా చేసి 15-20 నిమిషాలుంచాలి. ఆ తరువాత స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల దురద సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. ఒక గిన్నెలో వేడి నీళ్లు తీసుకొని అందులో వేపాకులు వేయాలి. ఆ నీళ్లను స్నానం చేసే నీళ్లల్లో కలుపుకుని స్నానం చేయాలి. ఇలా వారానికి 3 సార్లు చేస్తే దురద సమస్యల్నించి గట్టెక్కవచ్చు. చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసేందుకు కొబ్బరి నూనె అద్భుతమైన ఔషధంగా చెప్పవచ్చు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడైనా స్నానానికి ముందు కొబ్బరినూనెను శరీరానికి మర్దన చేసుకుంటే చర్మానికి పోషక గుణాలు అందించడమే కాకుండా ఇన్‌ఫెక్షన్ నుంచి దూరం చేస్తుంది.

## ఈ మసాలా దినుసులను తరచూ తీసుకోండి.. మీ శరీర రోగ నిరోధక శక్తి ఎప్పటికీ తగ్గదు..!

సీజన్లు మారినప్పుడు లేదా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు వస్తుంటాయి. గొంతు, ఊపిరితిత్తులు, శ్వాస నాళాల్లో కఫం చేరుతుంది. శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉన్నవారికి ఈ సమస్యల తీవ్రత తక్కువగానే ఉంటుంది కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే మాత్రం ఈ సమస్యలు మరింత ఇబ్బందులకు గురి చేస్తాయి. అలాగే ఫ్లూ, ఆస్తమా, బ్రాంకైటిస్, జ్వరం వంటి సమస్యలు కూడా వస్తాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తరచూ అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఒక పట్టాన తగ్గవు. కానీ మన ఇంట్లో ఉండే పలు మసాలా దినుసులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తిని ఎల్లప్పుడూ ఎక్కువగా ఉండేలా చేసుకోవచ్చు. దీంతో అనేక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### ఇంగువ, పసుపు..

మన వంట ఇంటి పదార్థాల్లో ఇంగువ కూడా ఒకటి. దీన్ని కొందరు తరచూ వంటల్లో వేస్తుంటారు. ఇది అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇంగువలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బయోటిక్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. రోజూ వంటల్లో ఇంగువను వేసి వాడితే ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇమ్యూనిటీ పవర్ ఎల్లవేళలా ఎక్కువగా ఉంటుంది. రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే పసుపును కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగాలి. లేదా పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి కూడా తాగవచ్చు. పసుపు వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు.

### మిరియాలు, లవంగాలు..

మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచడంలో మిరియాలు కూడా అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను నయం చేస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. రోజూ రాత్రి గోరు వెచ్చని పాలలో మిరియాల పొడి కలిపి తాగుతుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటైన లవంగాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. వ్యాధుల నుంచి రక్షిస్తాయి. రోజూ రాత్రి పూట ఒకటి లేదా రెండు లవంగాలను తిని గోరు వెచ్చని పాలు లేదా నీళ్లను తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

### మెంతులు..

మెంతులను కూడా మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తాం. ఇవి కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే వీటిని తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ రాత్రి పూట మెంతులను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే వాటిని తినాలి. ఇలా చేస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మెంతులను నేరుగా తినలేకపోతే మెంతుల పొడిని మజ్జిగలో లేదా గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

### దాల్చిన చెక్క..

ఇక వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటైన దాల్చిన చెక్క కూడా మనకు మేలు చేస్తుంది. ఇందులో మాంగనీస్, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని రోజూ తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. లేదా గోరు వెచ్చని పాలు, నీటిలో కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా మసాలా దినుసులు, వంట ఇంటి పదార్థాలు మన రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. కనుక వీటిని తరచూ తీసుకోవాలి.



# పాకిస్తాన్‌లో పేలుళ్లతో కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరువు..



**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సిందూర్ విజయం తర్వాత దేశం తన సైన్యాన్ని చూసి గర్వపడిందని, కానీ కాంగ్రెస్–ఆర్జేడీ దానిని ఇష్టపడటం లేదని ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. బీహార్‌లోని అర్రాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన.. రెండు పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్‌లో పేలుళు జరిగితే, కాంగ్రెస్ రాజకుటుంబం నిద్ర కోల్పోతోంది. ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్తాన్, కాంగ్రెస్ కోలుకోలేదు" అని గాంధీ కుటుంబాన్ని తీవ్రంగా విమర్శించారు. విక్షిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) ప్రతిజ్ఞతో ఎన్డీఏ ముందుకు సాగుతోంది. మరోవైపు, కాంగ్రెస్,ఆర్జేడీ ఘర్షణ పడుతున్నాయని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఒక రోజు ముందు బీహార్‌లో మూసిన తలుపుల వెనక దొంగల ఆట జరిగిందని ప్రధాని ఆరోపించారు. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేతను పేర్కొనడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని, ఆర్జేడీ కాంగ్రెస్ తలపై తుపాకీ పెట్టి ముఖ్యమంత్రి పదవిని దొంగిలించని ప్రధాని ఆరోపించారు. ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య గొడవ తీవ్రమైందని, మేనిఫెస్టోపై కాంగ్రెస్‌ను సంప్రదించలేదని, ఎన్నికల ముందు ఇంత ద్వేషం ఉంటే, ఎన్నికల తర్వాత ఒకరి తలలు ఒకరు పగలగొట్టుకుంటారని ఎద్దేవా చేశారు. ఇలాంటి వారు బీహార్ అభివృద్ధికి పనికి రారు అని ప్రధాని అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ పాలన జంగిల్ రాజ్ అని, ఎన్డీయే పాలన సుపరిపాలన అని ప్రధాని అన్నారు. నితీష్ కుమార్, ఎన్డీయే ప్రభుత్వం బీహార్‌ను జంగిల్ రాజ్ లాంటి క్లిష్ట కాలం నుంచి బయటకు తీసుకువచ్చిందని ప్రధాని చెప్పారు.

# ప్రభుత్వంలోని పార్టీలు సనాతన ధర్మం గురించి పెద్ద పెద్ద మాటలు చెప్పాయి..



**అమరావతి,:** శ్రీకాకుళంలోని కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం దురదృష్టకరం అని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. మరణించిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి తొక్కిసలాట సంఘటనలు మూడుసార్లు జరిగాయని గుర్తు చేశారు. ఆలయ ప్రతిష్టాపన తర్వాత ప్రతి శనివారం సుమారు 2 వేల మంది వస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. కానీ, నిన్న ఎక్కువ జనం పెరిగారని తెలిపారు. తాము ఈ విషయంపై రాజకీయం చేయదలచుకోలేదని, కానీ ప్రభుత్వం తమ బాధ్యతలు మార్చిపోయిందని బొత్స కోరారు. ఇక, స్థానిక పోలీసులు ఇద్దరు ముగ్గురు పంపించి ఉంటే సరిపోయేదని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడాలని, సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. గతంలో తిరుపతి, సింహాచలంలో జరిగిన సంఘటనల్లో ఎవరిపై నిర్దిష్ట చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో అసలు ప్రభుత్వం నడుస్తుందా అని సందేహం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న మూడు పార్టీలు సనాతన ధర్మం గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాయని ఎత్తి చూపారు. ప్రభుత్వ దుర్మార్గాల కారణంగా ఎలాంటి చర్యలు జరుగుతున్నాయో చూడొచ్చు.. సీఎం చంద్రబాబు, లోకేష్, ఆనం బాధ్యత వహిస్తారా అని నిలదీశారు. రిటైర్డ్ జడ్జితో ఎంక్వైరీ చేయాలి.. కేవలం గాలి కబుర్లు చెప్పడానికి కాదు అధికారం కట్టబెట్టింది అని మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ప్రాణాలకు విలువ కట్టలేమని, మానవత్వం తో వ్యవహరించాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కోరారు. అలాగే, పలాస తొక్కిసలాట ఘటనను ప్రక్కదోవ పట్టించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని బొత్స సత్యనారాయణ తెలిపారు. జయచంద్రా రెడ్డినీ ఎందుకు వదిలేశారు.. ప్రభుత్వం ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో, లబ్ధి కోసం ఆలోచిస్తుందన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ జెండా.. కేటీఆర్ రియాక్షన్ ఇదే..



**హైదరాబాద్, :** మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు జెండా ఎగురవేశారు. ఈ అంశంపై తాజాగా మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ స్పందించారు. బీఆర్ఎస్ గుండాలు దాడి చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని పేర్కొన్నారు. "60 లక్షల భారత రాష్ట్ర సమితి కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుంది. త్వరలోనే మణుగూరును సందర్శిస్తాను.. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నలుమూలలా, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని దాకా ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోంది.. దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉంది.." అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అసలు ఏం జరిగింది..?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంలో ఫర్నిచర్‌ని కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. కార్యాలయంలోకి కాంగ్రెస్ కార్యకర్తలు చొరబడి అందులో వస్తువులను ధ్వంసం చేశారు. కుర్చీలు, జండాలు బయటికి తీసుకొచ్చి కాల్చేశారు. ఇది గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం భవనమని చెబుతున్నారు. మాజీ విప్ రేగా కాంతారావు 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ లో చేరారు. పార్టీ మారిన ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చివేశారని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. నాడు అధికారం అండతో రేగా కాంతారావు చేసిన చర్యను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోలేకపోయారు. అప్పటి నుంచి ఆ కార్యాలయం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ కార్యాలయం కోసం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త స్థలాన్ని డొనేట్ చేశారు. ఆ స్థలంలో కార్యాలయ నిర్మాణం చేపట్టారు. ఇది తానే నిర్మించానని.. తనకే చెందుతుందని బీఆర్ఎస్ కార్యాలయంగా మార్చేశారు రేగా కాంతారావు. అయితే మొన్నటి ఎన్నికల్లో రేగా కాంతారావు ఓడిపోయిన తర్వాత మళ్లీ కాంగ్రెస్ లో ఉత్తేజం వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఈ కార్యాలయంలోకి చొరబడి.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సామాగ్రి, కుర్చీలు బయటకు తెచ్చి పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.

# డైవర్షన్ పాలిటిక్స్?లో భాగంగానే జోగి రమేష్ అరెస్ట్

**అమరావతి,:** వైసీపీ నేత, మాజీమంత్రి జోగి రమేష్ అరెస్ట్ పై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారంటూ ఎక్స్ లో ట్వీట్ చేశారు. చంద్రబాబు అండ్ కో నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడటంతో అడ్డంగా దొరికిపోయారు.. దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీ మాజీ మంత్రి జోగి రమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు.. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు.. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది పాలన మీది.. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది.. పట్టుబడ్డ వారిలో మీ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారే అని జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. ఇక, మీరు తయారు చేసిన నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టు షాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురద జల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లనా అని ప్రశ్నించారు. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించడానికి, మొంథా తుఫాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవ పట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడ్డారని విమర్శించారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతూందని మాజీ సీఎం జగన్ తెలిపారు. అయితే, నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు చేయించడానికి భయమెందుకు చంద్రబాబు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఎందుకు వెనకడుగు వేస్తున్నారు?.. మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెప్తే అది చేస్తుంది.. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్.. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? అని ఎద్దేవా చేశారు. ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం అని జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

# పారాచూట్ నేతలతో పరేషాన్..!

## టిక్కెట్ ఆశించి భంగపడిన వారికి అసంతృప్తి
## దక్కించుకున్న వారిలో సమన్వయ లోపం
## మారిన సీట్లలో మారుతున్న పొలిటికల్ సీన్
## వ్యూహమంటున్నా పార్టీలను వీడని ఆందోళన




పారాచూట్ నేతలు ఏమేరకు విజయా న్ని అందిస్తారనేది బిహార్‌లోని అన్ని పార్టీల్లో ఇప్పుడు చర్చనీయాంశమైంది. దాదాపు అన్ని పార్టీల నేతలూ దీన్నో సమస్యగానే భావిస్తున్నారు. రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ ఎన్నికలకు కొద్ది రోజులు ముందుగా అకస్మాత్తుగా పార్టీలో చేరిన వారికి(పారాచూట్ నేతలకు), టిక్కెట్ ఇచ్చి బరిలో దింపడం చకచకా చేసేశాయి. దీంతో ఆ పార్టీలు జనంలోకి వెళ్లలేక, అప్పటి వరకూ జనంలోనే ఉన్న అసంతృప్తి నేతలకు సమాధానం ఇచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితులు విజ యావకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతా యని విశ్లేషకులు అంటున్నారు. బిహార్ పీఠం చేజిక్కించుకోవడానికి ప్రతీ నియో జకవర్గమూ కీలకంగా మారింది. అందుకే ప్రతీ సీటుపైనా పార్టీలు ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆఖరి నిమిషంలో టిక్కెట్ చేజిక్కించుకున్న స్థానాల్లో విజయం సాధించాలంటే ప్రత్యేక వ్యూహ రచన తప్పదని భావిస్తున్నాయి.

## ఎవరిపై 'జాలి'?

దర్భంగా జిల్లా జాలి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా రిషి మిశ్రా అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఆయన తాత లలిత్ నారాయణ్ మిశ్రా రాజకీయ వారసత్వం టిక్కెట్ విషయంలో మలుపు తప్పింది. దీంతో తాజాగా పార్టీలో చేరిన వెంటనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఆర్‌జేడీ అభ్యర్థి జబీర్ అన్సారీ ఇక్కడ ఎమ్మెల్యే. ముస్లిం, యాదవ ఓటర్లు ఎక్కువగా ఉన్న ఈ స్థానంలో అభ్యర్థి మార్పు కారణంగా ఓటు బదలాయింపు ఏమేర ఉంటుందనేది కాంగ్రెస్ వర్గాల్లోనూ సందేహంగానే ఉంది.

## అలీనగర్‌లో అల్లుకుపోతారా?

గాయకుడు మైథిలీ ఠాకూర్‌ను బీజేపీ అలీనగర్ నుంచి పోటీకి దింపింది. ఇది బీజేపీ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఈసారి ఇక్కడ బీజేపీ గెలుస్తుందనే నమ్మకం ఇంతకాలం కేడర్‌లో ఉంది. బ్రాహ్మణ ఓటర్లు ఎన్‌డీయే పక్షం వైపు ఉన్నారనే విశ్వాసమే దీనికి కారణం. వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన మిశ్రీలాల్ యాదవ్ 2020లో కేవలం 10 వేల ఓట్ల తేడాతో గెలిచారు. ఈయన ఎన్‌డీయే అభ్యర్థి అయినప్పటికీ ఈసారి బీజేపీ ఒంటరిగా బరిలోకి దిగింది. ఓట్లు చీలిపోతే కష్టమని, కొత్త అభ్యర్థి గెలుపు జాతీయ నాయకుల ప్రచారంపై ఆధారపడి ఉంటుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. ఆఖరి నిమిషంలో ఈ ప్రయోగం సరికాదనే వాదన ఆ పార్టీ నుంచి విన్పిస్తోంది.

## 'ఔరా'అన్పించేదెవరు?

ముజఫర్‌పూర్ జిల్లా ఔరై నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ప్రాంతం. బీజేపీ అభ్యర్థి రామ్ సూరత్ కుమార్ ఇక్కడ ఎమ్మెల్యే. 47 వేల ఓట్ల మెజారిటీతో గతంలో గెలిచారు. ఇప్పుడీ స్థానాన్ని రమా నిషాద్‌కు కేటాయించింది పార్టీ. ఇప్పటి వరకూ ఆమె పార్టీలో కూడా లేరు. ఇంకా చెప్పాలంటే రాజకీయాలకూ ఆమె దూరంగానే ఉన్నారు. కేవలం ఇంటి పనులు మాత్రమే చేసుకుంటున్నారు. పార్టీలో చేరడం, టిక్కెట్ ఇవ్వడం అన్నీ నాలుగు రోజుల్లోనే జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఓటర్లను ఆమె ఎలా ప్రభావితం చేస్తారన్నది ప్రశ్నగానే మిగిలిపోయిందని బీజేపీ వర్గాలు అంటున్నాయి.

## ఆకట్టుకునేదెలా?

పైన పేర్కొన్న చోట్లనే కాదు.. అనేక సీట్లలో ఇదే ప్రయోగం. దీన్ని మార్పు అని పార్టీలు చెప్పుకుంటున్నాయి. స్థానిక అంశాలపై ప్రస్తుత అభ్యర్థిని ప్రజల అసంతృప్తికి దూరం చేయడమే వ్యూహమంటున్నాయి. టిక్కెట్ ఇవ్వడానికి ముందు జేడీయూలో ఉన్న కౌశల్ యాదవ్, పూర్తిమ యాదవ్‌ను నవాడ, గోవింద్‌పూర్ స్థానాలకు ఎంపిక చేయడం వ్యూహమేనని ఆర్‌జేడీ తెలిపింది. యాదవ్ ఓట్లకు గాలం వేయడమే దీని ఉద్దేశంగా పేర్కొంది. శివహర్ నుంచి ఆర్జేడీ ఎమ్మెల్యేగా ఉన్న చేతన్ ఆనంద్‌ను జేడీయూ నైస్బీనగర్ నుంచి బరిలోకి దింపింది. రాజ్‌పుత్‌లను ఆకర్షించడానికి జేడీయూ కోమల్ సింగ్‌ను నామినేట్ చేసింది, ఆయన తల్లి వీణా దేవి ఎల్‌జేపీ ఎంపీ. బీజేపీకి చెందిన అజయ్ కుష్వాహ్ జేడీయూ కండువా కప్పుకున్న వెంటనే ఆ పార్టీ ఆయనకు టిక్కెట్ ఇచ్చింది. ఎల్జేపీ సీటు సాధించడంలో విఫలమైన సరితా పాశ్వాన్ జేడీయూలో చేరారు. దీంతో, ఆమె ఆ పార్టీ అభ్యర్థి అయిపోయారు. ఇలాంటి వ్యూహ ప్రతివ్యూహాలు అన్ని పార్టీల్లో ఉన్నా విజయావకాశాలపై అనుమానాలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి.

# ఆపత్కాలంలో ఆసరా ఏది?

తెలుగు రాష్ట్రాలను కంటి మీద కునుకు లేకుండా చేసిన మొంథా తుపాను చివరకు ప్రశాంతంగా ముగిసినా ఎడతెరిపి లేని వర్షాలతో లక్షలాది ఎకరాల పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. రెండు చోట్లా నదులూ, వాగులూ, వంకలూ, గెడ్డలూ ఉధృతంగా ప్రవహించి కట్టలు తెంచుకుని జనావాసాలను ముంచెత్తాయి. సముద్రంలో పెను తుపానుగా బలపడి ప్రళయ భీకర రూపంతో భయపెడుతూ వచ్చిన తుపాను, తీరానికి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉండగా ఏర్పడిన 'విండ్ షీర్'(గాలికోత) ధాటికి విచ్ఛిన్నమై శాంతించిందని వాతావరణ నిపుణులంటున్న మాట. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంతాల్లో 15 లక్షల ఎకరాల్లోని వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో వరి విస్తీర్ణమే 11 లక్షలంటున్నారు. తెలంగాణలో దాదాపు 14 జిల్లాలు మొంథా ప్రభావంతో కుండపోత వర్షాలతో ఇక్కట్లపాలయ్యాయి. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతినటంతో పాటు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం సైతం నీట మునిగింది. ప్రకృతి వైపరీత్యాల ఆనవాళ్లను ముందుగా గుర్తించే సాంకేతికత అందుబాటులో కొచ్చి తుపాను తాకిడి ప్రాంతాల్లోని ప్రజలను సహాయ శిబిరాలకు తరలించటం సులభ మవుతోంది. కానీ అది మాత్రమే సరిపోదు. విపత్తులొస్తే... పంట నష్టం ఏర్పడితే జరగ గల నష్టాన్ని అంచనా వేసుకుని పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీలివ్వాలి. రైతులకు ఆసరాగా నిలిచే 'రైతు భరోసా' వంటి పథకాలుండాలి. ఆర్బీకేలు అన్ని విధాలా సాయపడాలి. పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలుండాలి. ఎన్నో తుపాన్లు చూశానని ఏపీ ముఖ్యమంత్రి స్వోత్కర్షకు పోతున్నారు. నిజమే... ఆయన వచ్చి నప్పుడల్లా అయితే తుపాన్లు లేదా కరువు కాటకాలు రివాజైన సంగతి తెలుసు. మరి ఎన్నో తుపాన్లు చూసిన నేతకు ఆపత్కాలంలో అక్కరకొచ్చే ముందస్తు చర్యలు తీసు కోవాలన్న స్పృహ ఎందుకు అడుగంటింది? అంతకుముందు జగన్ ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా పథకం అమలు చేశారు. అందువల్ల విపత్తుల బారిన పడిన 54.5 లక్షలమంది రైతులకు రూ. 7,802 కోట్లు బీమా పరిహారం లభించింది. కానీ తన ఏలుబడి మొదల య్యాక బాబు వీటన్నిటినీ ఎలా విస్మరించగలిగారు? ఆర్బీకేలను భ్రష్టుపట్టించారు. ఇన్‌పుట్ సబ్సిడీలు అటకెక్కాయి.



నిరుడూ, ఈ ఏడాదీ ఈ సబ్సిడీల రూపేణా ఒక్క రూపాయి అందించింది లేదు. బాబు సర్కారు నిర్వాకం వల్ల ఇప్పుడు పంట రుణాలు తీసుకున్న 19 లక్షల మంది రైతులకు మాత్రమే బ్యాంకులు కల్పించిన బీమా సదు పాయం ఉంది. మొంథా వల్ల తీవ్రంగా నష్టపోయిన మిగతా 66 లక్షల మంది రైతులు ఏం కావాలి? 'రైతు భరోసా' పేరు మార్చి 'అన్నదాత సుఖీభవ' అన్నారు. పేరేదైతేనేం... ఈ రెండేళ్లలో ప్రతి రైతుకూ ఇంతవరకూ రూ. 40,000 చొప్పున నగదు అందాలి. కానీ ఇచ్చిందెంత? కేవలం రూ. 5,000! అనుభవశాలి చేయాల్సిన పనేనా ఇది?! ప్రభుత్వం నుంచి ఏదో రూపేణా సాయం అందుతుంటే, పంటలకు బీమా సదు పాయం ఉంటే, దిగుబడులకు గిట్టుబాటు ధరలు అందజేస్తే ఇలాంటి కష్టకాలంలో నిండా మునిగిపోయామన్న దిగులు రైతులను ఆవరించేది కాదు. అవన్నీ ఎగ్గొట్టినందుకు దోషిగా నిలబడాల్సింది పోయి రైతులతో ఆయన పరిహాసమాడుతున్నారు. ప్రచార యావ శ్రుతి మించి ఆర్టీజీఎస్ కేంద్రంలో కూర్చుని తుపాను నిలువరించినట్టు తెగ ప్రచారం చేసుకుంటున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు తిండి, నీళ్లు లేక అలమటిస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలు అసలు చూస్తున్నారా? అక్కడక్కడ తూ తూ మంత్రంగా సాయం చేసి చాటుకోవటం తప్ప బాధితులందరికీ అందజేయాలన్న సంకల్పం ఏదీ? కొన్నిచోట్ల వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పక్షాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటం కొంత ఊరట. ఎన్టీఆర్ జిల్లాలో ఒక పునరావాస కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ అందించిన ఆహారం తీసుకున్నారన్న కక్షతో అక్కడివారిని టీడీపీ పెత్తందార్లు వెళ్లగొట్టిన వైనం తెలుసా? ఇప్పటికైనా మించిపోయింది లేదు. డబుల్ ఇంజన్ సర్కారని చెప్పుకుంటున్నారు గనుక బాధిత రైతులందరికీ తక్షణ సాయం అందించాలి. నష్టం అంచనాలు పక్కాగా ఉండాలి. నష్టపోయినవారికి సాధ్యమైనంత త్వరగా పూర్తి పరిహారం అందేలా చూడాలి.

# 'తాత్కాలిక సంధి' కాలం!



ఎట్టకేలకు అమెరికా–చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాట లకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది. ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. 'కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు' అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన 'అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను' తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది. ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరో పిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు.ద

ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు. దేశంలో కొనుగోలు శక్తి పడిపోవటంతో సరుకు అమ్ముడు కాక మార్కెట్లు నేలచూపు చూస్తున్నాయి. 2035 నాటికి ఏఐలో అగ్రగామిగా మారి తిరిగి పుంజుకోవాలనుకుంటున్నా అమెరికా నియంత్రణలు అడ్డంకిగా మారాయి. విద్య, నైపు ణ్యాల్లో భారీగా వ్యయం చేయాలనుకుంటున్న చైనా అందుకవసరమైన పెట్టుబడుల కోసం చూస్తోంది. అపురూప ఖనిజాల నియంత్రణ ద్వారా ఇప్పటికైతే అమెరికాను దారికి తెచ్చుకుంది. వచ్చే ఏప్రిల్‌లో బీజింగ్ సందర్శిస్తానని ట్రంప్ అంటున్నారు గనుక ఆ లోగా ఈ 'తాత్కాలిక సంధి' సామరస్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY
EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\